




నిర్వహణకు నిధులేవీ..?


మూగలదొడ్డి పంప్ హౌస్

కర్నూలు, మే 22 (ఆంధ్రజ్యోతి):

గురురాఘవేంద్ర ప్రాజెక్టు ఎత్తిపోతల పథకాల నిర్మాణానికి రూ.వందల కోట్లు ఖర్చు చేశారు. సాగునీటి ప్రాజెక్టులకు ఆపరేషన్ అండ్ మెయిన్‌టెనెన్స్ (ఓఅండ్ ఎం) నిధులు ఇస్తేనే అవి రైతులకు ఉపయోగపడతాయి. నిర్వహణ లేకపోతే నిరర్థకంగా మారుతాయి. గురు రాఘవేంద్ర ప్రాజెక్టు లిఫ్టుల తాజా పరిస్థితి అదే. ఐదేళ్లుగా జగన్ ప్రభుత్వం ఓఅండ్ఎం నిధులు ఇవ్వలేదు. తుంగభద్ర నది నుంచి వందల టీఎంసీలు వరద జలాలు కృష్ణా నదిలో కలసిపోతున్నా కరువు నేలకు ఉపయోగపడటం లేదు. రూ.11.35 కోట్లు తక్షణం ఇవ్వాలని అక్టోబరు నెలలో సీఈ కబీర్‌బాషా ప్రభుత్వానికి లేఖ రాసినా ఒక్క పైసా ఇవ్వలేదు. ఖరీఫ్ ప్రారంభం కానుంది. తుంగభద్ర జలాలు ఎత్తిపోతలు ప్రశ్నార్థకమేనని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాబోయే కొత్త ప్రభుత్వంపైనే రైతుల ఆశలు. పాలకుల నిర్లక్ష్యానికి గురై 'ఎత్తి'పోతున్న జీఆర్‌పీ పథకాలపై ఆంధ్రజ్యోతి ప్రత్యేక కథనం.



తుంగభద్ర వరద జలాలు 3.786 టీఎంసీల నీటిని ఎత్తిపోసి 45,790 ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యంగా గురురాఘవేంద్ర ప్రాజెక్టును చేపట్టారు. 2003 ఆగస్టు 22న అప్పటి ప్రభుత్వం జీవో ఎంఎస్ నం.132 జారీ చేసి రూ.177 కోట్లు నిధులు మంజూరు చేసింది. కోసిగి, మంత్రాలయం, నందవరం, ఎమ్మిగనూరు, పెద్దకడుబూరు మండలాల్లో ఎల్లెల్సీ చివరి ఆయకట్టుకు సాగునీరు అందించే మూగలదొడ్డి, పులచింత, చిలకలడోణ, సోగనూరు ఎత్తిపోతల పథకాలు జలవనరుల శాఖ గురురాఘవేంద్ర ప్రాజెక్టు (జీఆర్‌పీ) డివిజన్ ఇంజనీర్లు పర్యవేక్షణలో, సి. బెళగల్, గూడూరు, కోడుమూరు మండలాల్లో సాగునీరు అందించే కృష్ణదొడ్డి, రేమట, మునగాల, కంబదహాల్, చింతమానుపల్లె ఎత్తిపోతల పథకాలను ఏపీఎస్ఐడీసీ ఇంజనీర్ల పర్యవేక్షణలో చేపట్టారు. ప్యాకేజీ-97 కింద దుద్ది, మాధవరం, బసలదొడ్డి ఎత్తిపోతలకు రూ.65.21 కోట్లు మంజూరు చేస్తూ 2005 మార్చి 23న జీవో ఎంఎస్ నం.52 జారీ చేశారు. ఈ పథకాలను జీఆర్‌పీ డివిజన్ పర్యవేక్షణలో చేపట్టారు. వీటి నిర్మాణాలు పూర్తి చేసేనాటికి రూ.242.48 కోట్లు ప్రజాధనం ఖర్చు చేసినట్లు ఇంజనీర్లు తెలిపారు. 2003లో పనులు చేపడితే రాష్ట్ర విభజన తరువాత 2014-15లో వినియోగంలోకి వచ్చాయి. వీటితోపాటు రూ.255 కోట్లు ఖర్చు చేసి పులికనుమ ఎత్తిపోతల ప్రాజెక్టు, రూ.100 కోట్లు వెచ్చించి కులకుర్తి ఎత్తిపోతల పథకం నిర్మించారు. తంగభద్ర నది ఆధారంగా నిర్మించిన ఆయా ఎత్తిపోతల పథకాలకు దాదాపుగా రూ.597 కోట్లకు పైగా ప్రజా ధనం ఖర్చు చేసి నిర్మించిన ఈ ప్రాజెక్టులు నిర్వహణ, మరమ్మతులు లేక నిరుపయోగంగా మారుతున్నాయి. నిర్లక్ష్యం చేస్తే శిథిలావస్థకు చేరే ప్రమాదం ఉంది.

- నిరుపయోగంగా గురురాఘవేంద్ర ప్రాజెక్టు లిఫ్టులు
- నిర్లక్ష్యంలో జగన్ ప్రభుత్వం
- ఆరేడు నెలలు గడిచినా నివేదికలపై నిర్లక్ష్యం
- ఖరీఫ్ ప్రారంభం.. తుంగభద్ర జలాలు ఎత్తిపోతలపై అనుమానం


పూడికతో నిండిపోయిన బసలదొడ్డి స్టేజీ-2 పంప్‌హౌస్ అప్రోచ్ చానల్

నివేదికలు సరే.. నిధులేవి..?:

గురురాఘవేంద్ర ప్రాజెక్టులో భాగంగా స్టేజ్-1 లిఫ్టులు 7, స్టేజ్-2 లిఫ్టులు 8 కలిపి 12 ఎత్తిపోతల పథకాలు ఉన్నాయి. విద్యుత్ బిల్లులు, వివిధ మరమ్మతులు, నిర్వహణ సిబ్బంది (ఆపరేటర్లు) జీతాలు కోసం ప్రభుత్వం ఆపరేషన్ అండ్ మెయిన్‌టెనెన్స్ (ఓ అండ్ ఎం) కింద ఏటేటా నిధులు విడుదల చేయాల్సి ఉంది. 2019 వరకు అప్పటి టీడీపీ ప్రభుత్వంలో నిధులు ఇస్తూ వచ్చింది. జగన్ ప్రభుత్వం వచ్చాక ఐదేళ్లుగా ఓ అండ్ ఎం నిధులు ఇవ్వడం ఆపేశారు. నిర్వహణ సిబ్బంది జీతాలు, పైపులైన్ మరమ్మతులు, తుంగభద్ర నదిలో అప్రోచ్ ఛానల్‌లో జంగిల్ క్లియరెన్స్, పూడికతీత, స్టాండ్‌బై పంపుసెట్లు, విద్యుత్ ప్యానల్ బోర్డు మరమ్మతులు.. వంటి పనులకు రూ.15 కోట్లు ఇవ్వాలని 2022 సెప్టెంబరులో ప్రభుత్వానికి నివేదిక పంపినా ఒక్క పైసా ఇవ్వలేదు. జీఆర్‌పీ లిఫ్టులు, పులికనుమ, పులకుర్తి ఎత్తిపోతల పథకాలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఇంజనీర్లు ఓ అండ్ ఎం నిధులు రూ.90 కోట్లు అవసరం ఉందని, తక్షణమే విడుదల చేయాలని కోరుతూ 2023 జూన్‌లో మరో నివేదిక పంపారు. కొర్రీలు పెట్టి ఆ ఫైల్‌ను వెనక్కి పంపారే తప్ప పైసా ఇవ్వలేదు. కనీసం పులచింత, మూగలదొడ్డి, సోగనూరు, బసలదొడ్డి, దుద్ది, మాధవరం, చిలకలడోణ ఎత్తిపోతల పథకాలకు కనీసం రూ.11.35 కోట్లు ఇస్తే ఎండుతున్న ఎల్లెల్సీ ఆయకట్టు పంటలను రక్షించి రైతుల కన్నీళ్లు తుడవవచ్చని 2023 అక్టోబరు 13న ఇరిగేషన్ ప్రాజెక్టుల కర్నూలు ఈసీ కబీర్‌బాషా మరో నివేదిక పంపారు. ఎన్నికల ముందైనా నిధులు వస్తాయని ఆశిస్తే జగన్ ప్రభుత్వం మాత్రం స్పందించ లేదు.

కొత్త ప్రభుత్వంపైనే ఆశలు

తొలకరి వర్షాలు మొదలయ్యాయి. జూన్ ఒకటో తారీఖు నుంచి ఖరీఫ్ సీజన్ ప్రారంభం అవుతుంది. ఎగువన వర్షాలు కురిస్తే తుంగభద్రకు వరద వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. గురురాఘవేంద్ర ఎత్తిపోతల పథకాల ద్వారా తుంగభద్ర జలాలు ఎత్తిపోసి కరువు నేలను సస్యశ్యామలం చేయాలంటే మరమ్మతులు క్షణం చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. నిధులు లేక కరెంట్ బిల్లే చెల్లించ లేని దైన్యపరిస్థితుల్లో ఉన్నామని అధికారులే అంటున్నారు. అంటే.. జూన్ నెలలో ఏర్పాటు చేయబోయే కొత్త ప్రభుత్వంపైనే రైతులు ఆశలు పెట్టుకున్నారు. ఏ ప్రభుత్వం కొలువుదీరినా నిర్వహణ, మరమ్మతులకు నిధులు ఇచ్చి జీఆర్‌పీ ప్రాజెక్టు లిఫ్టుల ద్వారా ఎల్లెల్సీ ఆయకట్టు చివరి పొలాలకు తుంగభద్ర జలాలు ఎత్తిపోయాలని రైతులు కోరుతున్నారు.


అడుగంటిన బసలదొడ్డి రిజర్వాయర్

పోస్టల్ బ్యాలెట్ బాక్సులను జిల్లా కేంద్రానికి తరలించాలి

- ఓటమికి భయపడే వైసీపీ అప్రజాస్వామిక చర్యలు
- జిల్లా టీడీపీ అధ్యక్షుడు తిక్కారెడ్డి


సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి

కర్నూలు(అర్బన్), మే 22: సార్వత్రిక ఎన్నికల పోస్టల్ బ్యాలెట్ బాక్సులను జిల్లా కేంద్రంలోని స్ట్రాంగ్ రూమ్‌లో భద్రపరచాలని టీడీపీ జిల్లా అధ్యక్షుడు తిక్కరెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. జిల్లాలో ఎంపీ, ఎమ్మెల్యే ఎన్నికలకు సంబంధించిన పోస్టల్ బ్యాలెట్ బాక్సులను ఇప్పటి వరకు ఆలూరు, ఆదోని, మంత్రాలయం, ఎమ్మిగనూరు, కోడుమూరు, కర్నూలు, పత్తికొండ నియోజకవర్గం కేంద్రాల్లోని సబ్ ట్రెజరీ కార్యాలయాల్లోని స్ట్రాంగ్ రూమ్‌ల్లోనే భద్రపరిచారన్నారు. అక్కడ వాటికి భద్రత లేవన్న అనుమానాలను పోటీలో ఉన్న అభ్యర్థులు వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ తరుణంలో పోస్టల్ బ్యాలెట్ బాక్సులను అభ్యర్థుల సమక్షంలో పూర్తిస్థాయి భద్రత నడుమ కర్నూలు నగరంలోని స్ట్రాంగ్ రూమ్‌లకు తరలించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్‌ను లేఖ ద్వారా కోరినట్లు తెలిపారు. జిల్లా కేంద్రంలోని ఈవీఎంలు 3 అంచల భద్రత ఉన్నకారణంగా ఇక్కడైతేనే పోస్టల్ బ్యాలెట్లకు భద్రత ఉంటుందన్నారు. రాష్ట్రంలో ఎన్నికల ముందు, ఎన్నికల తర్వాత జరిగిన అధికార వైసీపీ అరాచకాలను పరిగణలోకి తీసుకుని సీఎం జగన్మోహన్‌రెడ్డి ఎంతకైనా తెగిస్తారనే అనుమానం ఉందన్నారు. ఇప్పటి వరకు ఉన్న సమాచారం ప్రకారం అన్ని సర్వేలు టీడీపీ, జనసేన, బీజేపీ కూటమికే అనుకూలంగా ఉన్నాయన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అవుతారని, సాక్షాత్తు కేంద్ర ఇంటలిజెన్స్ అభిప్రాయ పడిందన్నారు. ఓటమి భయంతో ఉన్న వైసీపీ నాయకులు అప్రజాస్వామిక చర్యలకు పాల్పడే అవకాశం ఉందన్నారు.

ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు, బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి నాగేశ్వరావు యాదవ్, తెలుగు మహిళ జిల్లా అధ్యక్షురాలు ముంతాజ్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు సత్రం రామకృష్ణ, ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు జేమ్స్, నాయకులు నాగరాజు, పోతురాజు రవికుమార్, కార్పొరేటర్ రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ఆగిన ఆరోగ్యశ్రీ

జిల్లాలో రూ.150 కోట్లకు పైగా బకాయిలు



కర్నూలు(హాస్పిటల్), మే 22: ఉమ్మడి జిల్లాలో ఆరోగ్యశ్రీ పథకం కష్టాల్లో కూరుకుపోయింది. ప్రభుత్వం గత ఐదారు నెలలుగా బకాయిలు చెల్లించకపోవడంతో ఉమ్మడి జిల్లాలోని 72 నెట్‌వర్క్ హాస్పిటల్స్‌లో బుధవారం సేవలు నిలిచిపోయాయి. కొన్ని హాస్పటల్‌లో ఆరోగ్యశ్రీ కింద ఓపీలు మాత్రమే చూశారు. మరికొన్ని హాస్పిటల్స్‌లో అడ్మిషన్లు చేర్చుకోలేదు. దీంతో రోగులు ఇబ్బందులు పడ్డారు. కర్నూలు జిల్లాలో 6.19 లక్షల ఆరోగ్యశ్రీ కార్డుదారులున్నాయి. జిల్లాలో రోజుకు వేయి మంది ఆరోగ్యశ్రీ కింద సేవలు పొందుతుండగా.. 200 నుంచి 300 మంది శస్త్రచికిత్స చేయించుకుంటారు. గత ఏడాది ఆగస్టు నుంచి జిల్లాలో సుమారు 150 కోట్ల మేరకు బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. ప్రభుత్వం గత ఏడాది ఆగస్టు నుంచి బిల్లులు చెల్లించకపోవడంతో ఆరోగ్యశ్రీ కింద రోగులకు చికిత్స అందించిన ఆసుపత్రులు బిల్లులు చెల్లిస్తే తప్ప సేవలు కొనసాగించబోమని ఏపీ స్పెషాలిటీ హాస్పిటల్స్ అసోసియేషన్ (ఆశా) సోమవారం ప్రకటించింది.

పేదలకు ఇబ్బంది లేకుండా చర్యలు

ఆరోగ్యశ్రీ సేవలకు ఇబ్బంది కలగకుండా అన్ని చర్యలు చేపట్టాం. నెట్‌వర్క్ హాస్పిటల్స్ ఆర్థిక వ్యవహారాలు, బడ్జెట్ అంతా ట్రస్టు సీఎఫ్‌వో చూసుకుంటారు. జిల్లాలో వైద్యసేవలు మాత్రమే మేం చూసుకుంటాం.

- డాక్టర్ భాస్కర్ రెడ్డి, ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్, కర్నూలు

ఇంటర్ సప్లిమెంటరీ జాగ్రత్తగా నిర్వహించండి

- రేపటి నుంచి పరీక్షలు ప్రారంభం
- ఆర్ఐవో ఎస్‌వీఎస్ గురువయ్యశెట్టి


సమావేశంలో మాట్లాడుతున్న ఆర్ఐవో

కర్నూలు(ఎడ్యుకేషన్), మే 22: ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలను ఈ నెల 24వ తేదీ వరకు పొరపాట్లు లేకుండా జాగ్రత్తగా నిర్వహించాలని పరీక్షల చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్టుమెంట్ ఆఫీసర్లను ఆర్ఐవో ఎస్‌వీఎస్ గురువయ్యశెట్టి ఆదేశించారు. బుధవారం స్థానిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అన్ని పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశామని అన్నారు. ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులకు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పరీక్షలు జరుగుతాయన్నారు. అన్ని పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని అన్నారు. ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులు 15,981 మంది, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 6952 మంది విద్యార్థులు సప్లిమెంటరీ పరీక్షలకు హాజరవుతున్నారన్నారు. మొదటి సంవత్సరం విద్యార్థుల కోసం 35 పరీక్ష కేంద్రాలను, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు 22 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. అన్ని పరీక్ష కేంద్రాల్లో తాగునీటి వసతి, మరుగుదొడ్లుతో పాటు విద్యుత్, ఫర్నీచర్లు వంటి పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయాలన్నారు. ఎక్కడైనా ఏదైనా పొరపాట్లు జరిగితే.. సంబంధిత చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్టుమెంట్ ఆఫీసర్లు బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. రెండు ఫ్లయింగ్ స్క్వాడ్స్, రెండు సిట్టింగ్ స్క్వాడ్స్‌తో పాటు డీఈసీ స్క్వాడ్, అబ్జర్వర్లను ఏర్పాటు చేశామన్నారు.

కౌంటింగ్‌కు సిబ్బంది నియామకం

కర్నూలు(కలెక్టరేట్), మే 22: జూన్ 4వ తేదీన జరగనున్న ఎన్నికల కౌంటింగ్‌కు 1560 సిబ్బందిని అధికారులు నియమించారు. 600 మంది హెడ్మాస్టర్లను సూపర్‌వైజర్లుగా, 600 మంది స్కూల్ అసిస్టెంట్లను అసిస్టెంట్లుగా, ఇతర శాఖలకు చెందిన 360 మందిని అబ్జర్వర్లుగా నియమించారు. శుక్రవారం జీఆర్సీ ఫంక్షన్ హాల్లో ఎన్నికల కౌంటింగ్ మొదటి శిక్షణ, 31వ తేదీన రెండో శిక్షణ నిర్వహించనున్నారు. ఇంటర్మీడియట్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలకు హాజరుకానున్న ఉద్యోగులకు ఆదివారం శిక్షణ కార్యక్రమానికి అధికారులు చర్యలు చేపట్టారు. ఆర్వోలు, ఏఆర్వోలు,ల డిప్యూటీ తహసీల్దార్లు, స్పెషల్ ఆఫీసర్లకు ఎన్నికల శిక్షణకు హాజరు కానున్నారు.

● **68 మంది ఉద్యోగులు సస్పెండ్:** ఎన్నికల విధులకు గైర్హాజరైన 40 మంది స్కూల్ అసిస్టెంట్లు, ఏడుగురు హెడ్మాస్టర్లు, 21 మంది ఇతర శాఖలకు చెందిన సిబ్బందిని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ జి.సృజన సస్పెండ్ చేశారు.




నేడు డీఈఈ సెట్

కర్నూలు(ఎడ్యుకేషన్), మే 22: ప్రభుత్వ జిల్లా విద్యాశాఖ శిక్షణా సంస్థల్లో రెండు సంవత్సరాల డీఈడీ కోర్సుల ప్రవేశానికి డీఈఈ సెట్ గురువారం నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూల్ బుధవారం తెలిపారు. పరీక్షకు జిల్లా వ్యాప్తంగా 825 మంది అభ్యర్థులు నమోదు చేసుకున్నారన్నారు. ఈ విద్యార్థుల కోసం కర్నూలు నగరంలోని నంద్యాల చెక్‌పోస్టు సమీపంలో ఉన్న సనత్‌నగర్‌లోని ఐయాన్ డిజిటల్ జోన్ ఐడీజెడ్ సెంటర్‌లో పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఈ పరీక్ష ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు కొనసాగుతుందన్నారు. అయితే అభ్యర్థులు ఉదయం 8 గంటలకే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని డీఈఓ సూచించారు. ఆలస్యంగా వచ్చిన అభ్యర్థులను పరీక్ష కేంద్రంలోనికి అనుమతించరని అన్నారు. ముగ్గురు కేంద్ర పరిశీలకులను నియమించినట్లు తెలిపారు. ఏమైనా సమస్యలు తలెత్తితే 9885716544, 9000822394 నెంబర్లను సంప్రదించాలని డీఈవో తెలిపారు.

ఓట్ల లెక్కింపునకు పకడ్బందీ ఏర్పాట్లు

- వీడియో కాన్ఫరెన్స్‌లో డీఐజీ సీహెచ్ విజయరావు



కర్నూలు, మే 22: ఓట్ల లెక్కింపు కేంద్రాల వద్ద పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కర్నూలు రేంజ్ డీఐజీ సీహెచ్ విజయరావు పోలీస్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన తన కార్యాలయ పరిధిలోని కర్నూలు, కడప, నంద్యాల, అన్నమయ్య జిల్లాల ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఓట్ల లెక్కింపు కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ మేరకు ఆయన పలు సలహాలు, సూచనలు చేశారు. సమస్యాత్మక ప్రాంతాలపై నిఘా ఉంచాలన్నారు. పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసుకోవాలన్నారు. కమాండ్ కంట్రోల్ నుంచి పోలీస్ అధికారులు ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేయాలన్నారు. కౌంటింగ్ కేంద్రాలవద్ద నిర్దీత దూరంలో అందరూ ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద ఏజెంట్లు, అభ్యర్థులు మాత్రమే ఉండేలా చూసుకోవాలని పేర్కొన్నారు. పెట్రోల్ బంకులకు నోటీసులు జారీ చేసి పెట్రోల్‌ను బాటిళ్లలో, క్యాన్లలో అమ్మకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ మేరకు దాడులు, తనిఖీలు చేపట్టాలని పేర్కొన్నారు. సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ అందుబాటులో ఉండేవిధంగా చూడాలని సూచించారు. ఈ నెల 30నుంచే ప్రతి జిల్లా సరిహద్దు ప్రవేశం, నిష్క్రమణల దగ్గర చెక్‌పోస్టులు ఏర్పాటు చేయాలన్నారు. డీఎస్పీలు, పోలీస్ అధికారులకు, కిందిస్థాయి సిబ్బందికి బందోబస్తు ప్రణాళికపై చర్యలు తీసుకుని బ్రీఫింగ్ చేయాలన్నారు. ప్రతి నియోజకవర్గానికి ఎస్సై స్థాయి అధికారిని అబ్జర్వేషన్ అధికారిగా కేటాయించాలని పేర్కొన్నారు. ట్రబుల్‌మాంగర్స్‌ను బైండోవర్ చేయాలని డీఐజీ సీహెచ్ విజయరావు ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో కర్నూలు జిల్లా ఎస్పీ కృష్ణకాంత్, నంద్యాల జిల్లా ఎస్పీ కె.రఘువీర్‌రెడ్డి, డీఎస్పీలు తదితరులు పాల్గొన్నారు.

సంఖ్యపై గెలుపు ధీమా



● డోన్ అసెంబ్లీ నుంచి 1994, 2004 ఎన్నికల్లో గెలిచిన కోట్ల కుటుంబం

● 2024లోనూ కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి గెలుస్తారని నమ్మకం



డోన్, మే 22: డోన్ అసెంబ్లీ నుంచి పోటీ చేసిన సంవత్సరం సంఖ్యపై కోట్ల కుటుంబం గెలుపు ధీమా వ్యక్తం చేస్తోంది. పోటీ చేసిన సంవత్సరం సంఖ్య కోట్ల కుటుంబానికి కలిసొస్తుందని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఎన్నికల్లోనూ టీడీపీ కూటమి డోన్ అభ్యర్థి కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి గెలుస్తాడనే ధీమాతో టీడీపీ వర్గాలు ఉన్నాయి. ప్రస్తుతం డోన్ నియోజకవర్గంలో కోట్ల కుటుంబం పోటీ చేసిన సంవత్సరం సంఖ్యపై ఆసక్తికర చర్చ సాగుతోంది. 1994 సంవత్సరం ఎన్నికల్లో డోన్ అసెంబ్లీ నుంచి సీఎం హోదాలో కోట్ల విజయభాస్కర్ రెడ్డి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించారు. ఆ తర్వాత 2004 ఎన్నికల్లో కోట్ల కుటుంబం కోడలుగా కోట్ల సుజాతమ్మ డోన్ నియోజకవర్గ రాజకీయాల్లో అడుగు పెట్టారు. అప్పుడు జరిగిన ఎన్నికల్లో డోన్ అసెంబ్లీ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన కోట్ల సుజాతమ్మ గెలు పొంది సంచలనం సృష్టించారు. మళ్లీ ఇప్పుడు 2024 ఎన్ని కల్లో డోన్ అసెంబ్లీ నుంచి టీడీపీ కూటమి అభ్యర్థిగా కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి బరిలో నిలిచారు. దీంతో పోటీ చేసిన సంవత్సరం సంఖ్యపై టీడీపీ వర్గాలు ఎన్నో అంచనాలు పెట్టుకున్నాయి. 1994, 2004 సంవత్సరాల ఎన్నికల్లో కోట్ల కుటుంబం గెలుపొందిందని, ఇప్పుడు 2024 ఎన్నికల్లోనూ కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి గెలుస్తారనే ధీమాను టీడీపీ వర్గాలు వ్యక్తం చేస్తున్నాయి. సంవత్సరం సంఖ్య కోట్ల కుటుంబానికి కలిసొస్తుందని, నియోజకవర్గంలో ఎక్కడ చూసినా చర్చ సాగుతోంది.

● కోట్ల సుజాతమ్మ కొండంత బలం:

టీడీపీ కూటమి డోన్ అభ్యర్థిగా పోటీ చేసిన కోట్ల సూర్యప్రకాష్ రెడ్డికి ఆయన సతీమణి కోట్ల సుజాతమ్మ కొండంత బలంగా నిలిచారు. డోన్ నుంచి ఒకసారి ఎమ్మెల్యేగా కోట్ల సుజాతమ్మ పని చేశారు. రెండోసారి అధికారంలో ఉండి మాజీ ఎమ్మెల్యేగా కోట్ల సుజాతమ్మ నియోజకవర్గ ప్రజలకు సేవలందించారు. దీంతో డోన్ నియోజకవర్గంలో కోట్ల సుజాతమ్మకు ప్రత్యేక స్థానం ఉంది. మొదటిసారి ఎమ్మెల్యే అభ్యర్థిగా డోన్ నుంచి పోటీ చేసిన కోట్ల సూర్యప్రకాష్ రెడ్డికి కోట్ల సుజాతమ్మ అన్ని తానై వెన్నంటూ నడిచారు. తన భర్త కోట్ల గెలుపు కోసం నియోజకవర్గంలో కోట్ల సుజాతమ్మ అలుపెరుగని పోరాటం చేశారు. నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించి టీడీపీ గెలుపు కోసం కోట్ల సుజాతమ్మ శ్రమించారు.

● గెలుపుపై కోట్ల అంచనాలెన్నో..

డోన్ అసెంబ్లీ నియోజకవర్గంలో టీడీపీ గెలుపుపై కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి ఎన్నో అంచనాలను వేసుకున్నారు. ఎన్నికల పోలింగ్ ముగిసి పది రోజులు కావడంతో ఇప్పటికే పలుమార్లు లెక్కల బిజీలో కోట్ల ఉన్నారు. నియోజకవర్గంలో పోలింగ్ బూతుల వారిగా పోలైన ఓట్లపై కోట్ల ఆరా తీశారు. ఏ మండలంలో టీడీపీకి ఎంత మెజారిటీ వస్తుందన్న దానిపై అంతర్గతంగా సర్వేలు కూడా చేయించి సమాచారం సేకరించినట్లు తెలిసింది. డోన్ అసెంబ్లీ నుంచి టీడీపీ అభ్యర్థిగా 10వేల ఓట్లకు పైగా మెజారిటీతో గెలుస్తానన్న ధీమాతో కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి అంచనా వేసినట్లు టీడీపీ వర్గాలు చెబుతున్నాయి.

ముగిసిన నరసింహస్వామి జయంతి ఉత్సవాలు



శ్రీవారికి చక్రస్నానం చేయిస్తున్న వేదపండితులు

ఆళ్లగడ్డ, మే 22: ఎగువ అహోబిలంలో జ్వాలా నరసింహస్వామికి బుధవారం వేదపండితులు తీర్థవారి చక్రస్నానం చేశారు. దీంతో గత పదమూడు రోజుల నుంచి జరుగుతున్న వైశాఖ మాస నరసింహస్వామి జయంతి బ్రహ్మోత్సవాలు ముగిశాయి. ఈ బ్రహ్మోత్సవాలలో అధిక సంఖ్యలో భక్తులు వివిధ ప్రాంతాల నుంచి తరలి వచ్చి స్వామిని దర్శించుకొని పూజలు చేశారు. దిగువ అహోబిలంలో 108 కలశాలతో నరసింహస్వామికి వేదపండితులు అభిషేకం నిర్వహించారు. వేకువజామున్నే ఉత్సవమూర్తులైన ప్రహ్లాద వరదస్వామి, శ్రీదేవి, భూదేవి అమ్మవార్లకు పూజలు నిర్వహించారు. అనంతరం వైశాఖ మాస నరసింహస్వామి జయంతి బ్రహ్మోత్సవాలలో అభిషేకం నిర్వహించారు. భక్తులకు వేపండితులు తీర్థప్రసాదాలు అందించారు.

నాసిరకం విత్తనాలు అమ్మితే చర్యలు

జేడీ వరలక్ష్మి హెచ్చరిక



(మాట్లాడుతున్న జేడీ వరలక్ష్మి

కర్నూలు(అగ్రికల్చర్), మే 22: వ్యాపారులు నాసిర కం, కల్తీ పత్తి విత్తనాలు అమ్మితే చర్యలు తప్పవని జేడీ వరలక్ష్మి అన్నారు. బుధవారం తన కార్యాలయంలో ఆమె మాట్లాడారు. ఖరీఫ్‌లో రాష్ట్రంలోనే అత్యధికంగా 2,43,689 హెక్టార్లల్లో పత్తి పంట సాగవుతుందని అంచ నా వేసినట్లు జేడీ తెలిపారు. కర్నూలు జిల్లాలో పత్తి సాగు విస్తీర్ణం ఎక్కువగా ఉన్నందని అన్నారు. తొలకరి వర్షాలు పడుతుండటంతో రైతులు సాగుకు సిద్ధమవుతున్నారని తెలిపారు. ఇదే అదునుగా వ్యాపారులు, దళారులు నకిలీ, నాసిరకం పత్తి విత్తనాలను అంటగట్టే ప్రమాదం ఉందని, రైతులు లైసెన్సు పొందిన డీలర్ల వద్ద గుర్తింపు పొందిన కంపెనీల విత్తనాలను మాత్రమే కొనుగోలు చేయాలని సూచించారు. దళారుల వద్ద లూజు విత్తనాలు, డూప్లికేట్ ప్యాకింగ్ ఉన్న విత్తనాలు ఎట్టి పరిస్థితుల్లో కొనుగోలు చేయరాదని విజ్ఞప్తి చేశారు. విత్తన కొనుగోలు సమయంలో ప్యాకింగ్ ఉన్న విత్తనాలను తేదీ, ఎంఆర్‌పీ ధర తదితర వివరాలను తెలుసుకోవాలని చెప్పారు. రైతులకు విత్తన నాణ్యతపైన సందేహాలు ఉంటే సమీపంలోని అగ్రి ఇంటిగ్రేటెడ్ ల్యాబులో ఉచితంగా విత్తన నాణ్యత ధ్రువీకరణ పరీక్షలు చేయించి నిర్ధారించుకోవాలని అన్నారు. డీలర్లు ఎవరైనా ఎంఆర్‌పీ కంటే అధిక ధరలకు పత్తి విత్తనాలను విక్రయించినట్లు తమ దృష్టికి వస్తే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయించి లైసెన్సులను రద్దు చేయడమే కాకుండా కటకటాల్లోకి తోయిస్తామని హెచ్చరించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు తనిఖీ బృందాలు ఏర్పాటు చేశామని, ఆ బృందాలు జిల్లాలో విస్తృతంగా తనిఖీలు చేస్తున్నాయని తెలిపారు.

డిగ్రీ సెమిస్టర్ పరీక్షల్లో నలుగురు డిబార్

కర్నూలు(అర్బన్), మే 22: రాయలసీమ యూనివర్సిటీ పరిధిలోని 2,4, సెమిస్టర్ పరీక్షల్లో నలుగురు విద్యార్థులు డిబార్ అయ్యారని పరీక్షల విభాగం కంట్రోలర్ ఎన్ వెంకటేశ్వర్లు తెలిపారు. ఉమ్మడి కర్నూలు, నంద్యాల జిల్లాలోని 61 పరీక్షా కేంద్రాల్లో రెండో సెమిస్టర్‌కు 2426కు 2178, నాలుగో సెమిస్టర్‌కు 8153కు 7494 మంది విద్యార్థులు హాజరయ్యారని తెలిపారు. నందికొట్కూరులో శ్రీసాయిరామ్ డిగ్రీ కళాశాలలో ముగ్గురు విద్యార్థులు, నంద్యాల శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో ఒకరు డిబార్ అయ్యారని వెల్లడించారు.

జిరాక్స్, ఇంటర్నెట్ సెంటర్లు బంద్ చేయాలి

కర్నూలు(న్యూసిటీ), మే 22: ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షల నేపథ్యంలో ఈ నెల 24 జూన్ 1 వరకు పరీక్షా కేంద్రాల వద్ద జిరాక్స్, ఇంటర్నెట్ సెంటర్లు బంద్ చేయాలని కార్మిక శాఖ ఉప కమిషనర్ కే వెంకటేశ్వర్లు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్మీడియట్ బోర్డు ఉత్తర్వుల మేరకు ఉదయం 9.00 నుంచి మధ్యాహ్నం 12.00 వరకు, 2.30 గంటల నుంచి సాయంత్రం 5.30 వరకు జిల్లాలోని పరీక్షా కేంద్రాల వద్ద జిరాక్స్, ఇంటర్నెట్ సెంటర్లను యజమానులు మూసి వేయాలని అన్నారు. లేకపోతే యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

నంద్యాలలో సత్య ఏజన్సీస్ షోరూమ్ ప్రారంభం



సత్య ఏజన్సీస్ షోరూమ్‌ను ప్రారంభిస్తున్న ఎండీ జాన్‌సన్

నంద్యాల (కల్చరల్), మే 22: నంద్యాల పద్మావతి నగర్ సత్య ఏజన్సీస్ వారి 20వ షోరూమ్ బుధవారం ఘనంగా ప్రారంభమైంది. బిల్డింగ్ యజమాని వి.సత్యనారాయణ రిబ్బన్ కట్ చేసి షోరూంను ప్రారింభించారు. ఆయనతో పాటు సత్య ఏజన్సీ ఎండీ జాన్‌సన్, ఏపీ హెడ్ సెంథిల్, ప్రముఖ బ్రాండ్ కంపెనీలకు సంబంధించిన ప్రతినిధులు పాల్గొన్నారు. సత్యా ఏజన్సీలో నంద్యాలతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలకు సరసమైన ధరలతో ఎలక్ట్రిక్, హోమ్ నీడ్ వస్తువులు లభిస్తాయన్నారు. లాభాపేక్ష కాకుండా ప్రజలకు అందుబాటులో ఉండేలా తమ షోరూమ్‌ను ప్రారంభించినట్లు నిర్వాహకులు తెలిపారు. నాణ్యతకు, నమ్మకానికి సత్య ఏజన్సీ మారుపేరు అని వారు పేర్కొన్నారు.

ఇసుక అక్రమ రవాణాపై ఉక్కుపాదం

10 ట్రాక్టర్లు సీజ్, కేసులు నమోదు : సెబ్ సూపరింటెండెంట్



సీజ్ చేసిన ట్రాక్టర్లను చూపుతున్న సెబ్ ఈఎస్

కర్నూలు(అర్బన్), మే 22: ఇసుక అక్రమ తవ్వకాలు, రవాణాపై ఉక్కుపాదం మోపుతామని జిల్లా స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సూపరింటెండెంట్ రవికుమార్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కర్నూలు నగరంలోని మునగాలపాడు, మామిదాలపాడు, జోహరాపురంలో- 8 ట్రాక్టర్లు, పత్తికొండ సమీపంలోని పోతిరాళ్ల వంక వద్ద-2, ఆదోని మురవణి వద్ద 2 ట్రాక్టర్లను సీజ్ చేశామని వెల్లడించారు. ఎన్నికల కమిషన్ పర్యటన రోజు నుంచి ఇప్పటి వరకు జిల్లాలో ఇసుక అక్రమ రవాణాకు సంబంధించి 131 కేసులు నమోదు చేశామన్నారు. సమావేశంలో డీటీఎఫ్ సీఐ నరసనాయుడు, సీఐ రాజేంద్ర ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

సచివాలయ సెక్రటరీ సస్పెన్షన్

నంద్యాల టౌన్, మే 22: నంద్యాల మున్సిపాలిటీ పరిధిలో 39వ వార్డు సచివాలయం లో వార్డు ఎడ్యుకేషన్ అండ్ డేటా ప్రాసెసింగ్ సెక్రటరీగా పని చేస్తున్న అబ్దుల్ రహి మాన్‌ను సస్పెండ్ చేసినట్లు మున్సిపల్ కమిషనర్ నిరంజన్‌రెడ్డి తెలిపారు. సచివాల య పరిధిలో ఏడాది జనవరి 1 నుంచి మే 16వ తేదీ వరకు వివిధ పన్నుల మొత్తా న్ని ఖజానాకు జమ చేయడంలో అవకతవకలకు పాల్పడినట్లు రుజువు కావడంతో సస్పెండ్ చేసినట్లు తెలిపారు. ప్రజల నుంచి సేకరించిన రూ.2,21,363 మొత్తంలో రూ.1,56,651 ప్రభుత్వ ఖజానాకు జమ చేసినట్లు విచారణలో తేలినట్లు తెలిపారు.

తుంగభద్ర నదిలో పది మొసళ్లు!

మంత్రాలయం, మే 22: మంత్రాలయం మండలంలోని మాధవరం బ్రిడ్జి సమీపంలో తుంగభద్రనదిలో పది మొసళ్లు సంచారం చేస్తున్నాయి. మూడు రోజులుగా పెద్ద సైజులో ఉన్న మొసళ్లు సంచారం చేస్తుండటంతో పశులకాపర్లు, చేపల వేటగాళ్లు నదిలో తిరుగుతుండటంతో భయాందోళన చెందుతున్నారు. అటు ఆంధ్ర, ఇటు కర్ణాటక నదీతీర గ్రామాల్లోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, కర్ణాటక పోలీసులు, ఆంధ్ర పోలీసులు హెచ్చరికలు జారీ చేస్తున్నారు. ఐదు రోజుల క్రితం కురిసిన భారీ వర్షానికి ఎగువ నుంచి దాదాపు పదికి పైగా మొసళ్లు సంచరిస్తుండటంతో బ్రిడ్జిపై నుంచి మొసళ్లను చూసేందుకు ప్రజలు వస్తున్నారు. అయితే నదిలో దిగే రైతులు, పశువుల కాపర్లు, చేపల వేటగాళ్లు భయాందోళనలు చెందుతున్నారు. మత్స్యశాఖ అధికారులు తుంగభద్ర నదిలో ఉన్న పది మొసళ్లను వెంటనే పట్టుకుని సురక్షత ప్రాంతాలకు తరలించాలని ఇరు రాష్ట్రాల్లో ఉన్న నదీతీర గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలి

● విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు అందేలా చర్యలు తీసుకోవాలి ● జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యుయేల్

కర్నూలు(ఎడ్యుకేషన్), మే 22: వేసవి సెలవుల అనంతరం పాఠశాలలు పునఃప్రారంభమయ్యే నాటికి పూర్తి స్థాయిలో మౌలిక వసతులు కల్పించాలని విద్యాశాఖ అధికారులను జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యుయేల్ ఆదేశించారు. బుధవారం స్థానిక మాంటిస్సోరి పాఠశాలలో విద్యాశాఖ అధికారులతో డీఈవో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జేవీకే కిట్లు, ఉచిత పాఠ్య పుస్తకాలు పూర్తి స్థాయిలో విద్యార్థులకు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రైవేటు పాఠశాలల్లో యూకేజీ, అంగన్‌వాడీ కేంద్రాల్లో ఎంత మంది చదువుకుంటున్నదీ వివరాలను సేకరించి జిల్లా కేంద్రానికి పంపాలని సూచించారు. ఆర్‌టీఈ 12(1)(సి) చట్టం కింద జిల్లాలో 463 మంది పాఠశాలలో వివిధ కారణాలతో చేరలేదన్నారు. జిల్లాలో జీరో ఎన్‌రోల్‌మెంట్, ఉపాధ్యాయులు లేని పాఠశాలలతో పాటు మిగులు ఉపాధ్యాయుల వివరాలను సేకరించాలని తెలిపారు. ఈ సమావేశంలో ఎస్‌ఎస్‌ఏ ఏపీసీ విజయజ్యోతి కుమారి, జ్యోత్స్నరెడ్డి, ఉప విద్యాశాఖ అధికారులు, మండల విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డీఈవో శామ్యుయేలు

● గైర్హాజరైన ఎంఈవోలకు షోకాజ్ నోటీసులు:

కర్నూలు మాంటిస్సోరి పాఠశాలల్లో జరిగిన జిల్లా స్థాయి విద్యాశాఖ అధికారుల సమీక్ష సమావేశానికి గైర్హాజరైన ఆరుగురు మండల విద్యాశాఖ అధికారులకు డీఈవో శామ్యుయేల్ షోకాజ్ నోటీసులు జారీ చేశారు. గైర్హాజరుకు సంజాయిషీ ఇవ్వాలని ఆదేశించారు. లేకపోతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

అంతా హడావుడే..!

● రూ.23 కోట్లతో ఏపీఈఆర్‌సీ భవనం నిర్మాణం

● 75-80 శాతం కూడా పూర్తికాని పనులు

● నేడు ప్రారంభానికి అధికారుల ఏర్పాట్లు

కర్నూలు, మే 22 (ఆంధ్రజ్యోతి): కర్నూలు నగర శివారులోని రూరల్ మండల పరిధిలోని దిన్నదేవరపాడు గ్రామం దగ్గర 220 కేవీ సబ్ స్టేషన్ ఆవరణలో దాదాపు రూ.23 కోట్లతో ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ (ఏపీఈఆర్‌సీ) శాశ్వత భవన నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. నిర్మాణ పనులు చివరి దశలో ఉన్నాయి. 75-80 శాతం పూర్తయ్యాయని అధికారులు అంటున్నారు. పనులు పూర్తికాకుండానే గురువారం ఏపీఈఆర్‌సీ భవనం ప్రారంభోత్సవానికి విద్యుత్ అధికారులు సన్నాహాలు చేయడం విమర్శలకు తావిస్తోంది. రాష్ట్రంలో విద్యుత్ వినియోగదారుల నుంచి వచ్చే ఫిర్యాదుల పరిష్కారం, ఏటేటా విద్యుత్ చార్జీలు నిర్ణయించడంతో ఈ కమీషన్ కీలక పాత్ర పోషిస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వం నియమించే హైకోర్టు రిటైర్డ్ జడ్జి చైర్మన్‌గా పాలకవర్గం పని చేస్తున్నది. ప్రస్తుతం ఏపీ విద్యుత్ నియంత్రణ మండలి చైర్మన్ జస్టిస్ సీవీ నాగార్జునరెడ్డి కొనసాగుతున్నారు. రాష్ట్ర విభజన తరువాత ఏపీఈఆర్‌సీ ప్రధాన కార్యాలయం హైదరాబాదులోనే ఉండేది. ఏపీఈఆర్‌సీ ఉన్నతాధికారులు హైదరాబాద్ నుంచి అమరావతికి అటూ ఇటూ తిరుగుతూ విధులు నిర్వహించాల్సి వచ్చేది. ఈ పరిస్థితుల్లో ప్రధాన కార్యాలయం హైదరాబాదు నుంచి అమరావతికి తరలిస్తూ 2019 జూలై నెలలో ఉత్తర్వులు జారీ అయ్యాయి. ప్రస్తుతం ఏపీ విద్యుత్ నియంత్రణ మండలి ప్రధాన కార్యాలయం కర్నూలుకు తరలించి దాదాపు రూ.23 కోట్లతో శాశ్వత భవన నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. అయితే.. పనులు పూర్తి కాకుండానే ఓ వైపు సిమెంట్ ప్లాస్టింగ్ చేస్తూ, మరో వైపు రంగులు వేస్తూ నేడు ప్రారంభోత్సవానికి హడావుడి చేయడం విమర్శలకు తావిస్తున్నది. అయితే.. జూన్ 4న ఓట్ల లెక్కింపు ఉంది. ఆ తర్వాత ఏ ప్రభుత్వం వస్తుందో..? ముందే ప్రారంభిస్తే పోలా.. అని ఉన్నతాధికారులు హడావుడి చేస్తున్నట్లు సమాచారం. మరో 12 రోజుల్లో ఎన్నికల కోడ్ ముగుస్తుంది. ఈ తరువాత భవనాన్ని అన్ని హంగులతో ప్రారంభోత్సవం చేసే అవకాశం ఉన్నా..ఈ హడావుడి ఎందుకు అనే ప్రశ్నలు వెల్లువెత్తున్నాయి. ఈ విషయంపై మాట్లాడేందుకు అధికారులు ఇష్టపడడం లేదు.



పనులు చేస్తూ ప్రారంభోత్సవానికి సన్నాహాలు చేస్తున్న ఏపీ ఈఆర్‌సీ భవనం



వీడిన జంట హత్య కేసు మిస్టరీ

గొడవ కారణంగానే మహిళల హత్య ● ఆటో డ్రైవర్ అరెస్టు

కర్నూలు, మే 22: తాలుకా పోలీస్‌స్టేషన్ పరిధిలో గార్గేయపురం చెరువులో ఆదివారం వెలుగులోకి వచ్చిన ఇద్దరు మహిళల మృతదేహాల కేసు మిస్టరీని పోలీసులు ఛేదించారు. ఈ కేసులో నిందితుడు షేక్ మహబూబ్‌బాషాను అరెస్టు చేశారు. తాలుకా సీఐ శ్రీధర్, నాలుగో పట్టణ సీఐ శంకరయ్య ఆధ్వర్యంలో జరిగిన దర్యాప్తులో నిందితుడిని గుర్తించారు. సీఐలు తెలిపిన వివరాల మేరకు వివరాలు ఇలా... మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన అరుణ, జానకిలు వేశ్యవృత్తికి అలవాటు పడి కర్నూలు కొత్తబస్టాండు ప్రాంతంలో తిరుగుతూ ఉండేవారు. స్థానిక లాడ్జిల్లో ఉంటూ జీవనం సాగించేవారు. ఈ క్రమంలో ఆటో డ్రైవర్ షేక్ మహబూబ్‌బాషాతో పరిచయం ఏర్పడింది. వీరిని తరచూ విటుల వద్దకు తీసుకెళ్లేవారు. అయితే గత వారం జానకితో ఆటోడ్రైవర్ గొడవ పడ్డాడు. జానకి తనకు తెలిసిన వారితో ఆటోడ్రైవర్ షేక్ మహబూబ్‌బాషాను కొట్టించింది. ఇది మనసులో ఉంచుకున్న ఆటో డ్రైవర్ ఎలాగైనా జానకిని హత మార్చాలని నిర్ణయించుకున్నాడు. ఈ క్రమంలో జానకి, అరుణ ఆటో డ్రైవర్ మహబూబ్‌బాషాతో కలిసి దుస్తులు ఉతికేందుకు గార్గేయపురం చెరువు వద్దకు వెళ్లారు. వారిద్దరు దుస్తులు ఉతికి బయట ఆరబెట్టుకున్న తర్వాత స్నానం చేసేందుకు చెరువులోకి దిగారు. గమనించిన మహబూబ్‌బాషా జానకిని నీటిలో ముంచి ఊపిరి ఆడకుండా చేశాడు. అప్రమత్తమైన అరుణ జానకిని కాపాడబోయి ఆమె కూడా నీటిలో మునిగిపోయింది. ఇద్దరు చనిపోయారని తెలుసుకున్న తర్వాత మహబూబ్‌బాషా అక్కడి నుంచి పరారయ్యాడు.

● కేసు ఎలా ఛేదించారంటే...

గార్గేయపురం చెరువులో ఆదివారం జంట మృతదేహాలు లభ్యం కావడంతో కలకలం రేపింది. దీంతో పాటు సమీపంలో మసీదు వెనుకాల మరో మహిళ మృతదేహం లభ్యం కావడంతో ప్రాధాన్యత సంతరించుకుంది. డీఐజీ, ఎస్పీలు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని గమనించారు. కేసు ఛేదించేందుకు మూడు టీములను ఏర్పాటు చేశారు. టూటౌన్ సీఐ ఇంతియాజ్‌బాషా, నాలుగో పట్టణ సీఐ శంకరయ్య, తాలుకా సీఐ శ్రీధర్ ఆధ్వర్యంలో కేసు దర్యాప్తు సాగింది. మొదటగా ఆ ఇద్దరి మహిళలను గుర్తించిన పోలీసులు ఆ క్రమంలోనే కేసు దర్యాప్తు కొనసాగించారు. బస్టాండు సమీపంలో వెళ్లి ఆ ఇద్దరు మహిళల ఫొటోలతో ఆరా తీశారు. మమత అనే ఓ మహిళ వీరిని గుర్తించి స్థానికంగా ఓ లాడ్జిలో ఉంటారని సమాచారం ఇచ్చింది. లాడ్జికి వెళ్లి పోలీసులు విచారిస్తే.. శనివారం ఉదయం సమీపంలోని ఓ కల్లు దుకాణానికి వెళ్లినట్లుగా తెలిపారు. ఆ కల్లు దుకాణంలో వెళ్లి విచారించారు. కల్లు దుకాణం నిర్వాహకుడు ఆ ఇద్దరిని గుర్తించి ఆదివారం రోజు ఉదయం ఇద్దరు మహిళలతో పాటు ఆటో డ్రైవర్ మహబూబ్‌బాషా ఫుల్లుగా కల్లుతాగి ఆటోలో గార్గేయపురం చెరువు వద్దకు వెళ్లారని చెప్పారు. ఆ తర్వాత సాయంత్రం ఆటో డ్రైవర్ ఒక్కడే వచ్చాడని.. వారి దుస్తులు కూడా తీసుకువచ్చాడని అన్నారు. ఆ ఇద్దరు మహిళలు వేరేవారితో కారులో వెళ్లిపోయారని తనతో ఆటో డ్రైవర్ మహబూబ్ బాషా తెలిపినట్లు కల్లు దుకాణం నిర్వాహకుడు పోలీసులకు వివరించారు. దీంతో పోలీసులు ఆటోడ్రైవర్ మహబూబ్‌బాషాను అదుపులోకి తీసుకుని విచారించారు. నిందితుడు తాను చేసిన నేరాన్ని ఒప్పుకున్నాడు. నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు సీఐ శ్రీధర్ తెలిపారు.



'సీఐటీయూ ఆవిర్భావ దినోత్సవాన్ని జయప్రదం చేయండి'



మాట్లాడుతున్న పీఎస్ రాధాక్రిష్ణ

కర్నూలు(న్యూసిటీ), మే 22: ఈనెల 30న జరిగే సీఐటీయూ ఆవిర్భావ దినోత్సవాన్ని జయప్రదం చేయాలని జిల్లా అధ్యక్షుడు పీఎస్. రాధాక్రిష్ణ కార్మికులకు పిలుపునిచ్చారు. బుధవారం కార్మిక కర్షక భవన్‌లో ఏర్పాటు చేసిన సమా వేశంలో ఆయన మాట్లాడుతూ సీఐటీయూ కార్మిక సంఘం 1970 మే 30న ఏర్పాటు చేశారన్నారు. గడిచిన 54 సంవత్సరాల్లో కార్మికుల శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా, కార్మికుల హక్కుల కోసం నిరంత రం పోరాటం చేసిందన్నారు. ఈ సమావేశంలో సీఐటీయూ నగర కార్య దర్శి సీహెచ్ సాయిబాబా, నగర అధ్యక్షుడు ఆర్.నరసింహులు, ఎర్రమల్ల రామిరెడ్డి, మద్దిలేటి, శేఖర్ పాల్గొన్నారు.

● డ్రైవింగ్ లైసెన్సు ప్రైవేటు సంస్థలకు అప్పజెప్పే ప్రక్రియను తక్షణమే ఆపేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు పీఎస్.రాధాక్రిష్ణ డిమాండ్ చేశారు. కేకే భవన్‌లో ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం జూన్ 1 నుంచి ప్రైవేట్ సంస్థల్లో డ్రైవింగ్ లైసెన్సులు జారీ చేసేలా నిబంధనలు తీసుకురా వడం దారుణమన్నారు. ఆర్‌టీఏ కార్యాల యాలను ప్రైవేటు సంస్థలకు అప్పజెప్పే విధంగా కేంద్ర ప్రభుత్వం నిర్ణయాలు తీసుకోవడం సరికాద న్నారు. ప్రైవేటు సంస్థలకు ఇవ్వడం వల్ల ఫీజులు పెరగ డమే కాకుండా అనర్హులు డ్రైవింగ్ లైసెన్సు తీసుకోవడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. ఈ సమావేశంలో ఫెడరేషన్ ఉపాధ్యక్షుడు బి.రాధాక్రిష్ణ, ప్రధాన కార్యదర్శి కే.ప్రభాకర్, మహమూద్, గంగాధర్ పాల్గొన్నారు.

జాబ్ కార్డులకు దరఖాస్తు చేసుకోవాలి

సి.బెళగల్, మే 22: జాబ్ కార్డులు లేని దరఖాస్తు చేసుకోవాలి ఏపీవో లక్ష్మన్న సూచించారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయం సమావేశ భవనంలో ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఉపాధి సిబ్బందితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఏపీవో లక్ష్మన్న మాట్లా డుతూ మండలంలోని గ్రామాల్లో జాబ్ కార్డు లేకుండా ఉపాధి పనులకు వచ్చే కూలీలు జాబ్ కార్డు కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. అలాగే సాగునీరు సమృద్ధిగా ఉన్న సన్నకారు రైతులు పండ్ల తోటలపై దృష్టి పెట్టాలన్నారు. పండ్లతోటలను పెంచుకునే రైతులకు ప్రభుత్వం యాభై శాతం సబ్సిడీ ఇస్తుందన్నారు. ఈసీ పృధ్వీరాజు పాల్గొన్నారు.

25న జిల్లా స్థాయి రగ్బీ జూనియర్ జట్ల ఎంపిక

కర్నూలు(స్పోర్ట్స్), మే 22: స్థానిక బీ.క్యాంపు క్రీడా మైదానంలో ఈనెల 25న ఉదయం 9 గంటలకు జూనియర్ బాలబాలికల అండర్-18 రగ్బీ జట్లకు క్రీడాకారుల ఎంపిక నిర్వహిస్తున్నట్లు జిల్లా సంఘం అధ్యక్షుడు గుడిపల్లి సురేందర్, కార్యదర్శి రామాంజనేయులు తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 30, 31 తేదీల్లో విశాఖపట్నం జిల్లా తిమ్మాపురం (భీమిలి)లో జరిగే రాష్ట్ర స్థాయి జూని యర్ బాలబాలికల చాంపియన్‌షిప్‌లో పాల్గొంటారని వారు తెలిపారు. 2006, 2007, 2008, 2009 సంవత్సరాల్లో జన్మించిన వారు ఎంపికకు అర్హులని, ఆసక్తి గల బాల బాలికలు ఈనెల 25న ఉదయం 9 గంటలకు రూ.10 దరఖాస్తు రుసుం చెల్లించి నేరుగా ఎంపికలో పాల్గొనవచ్చని వారు తెలిపారు.

నర్సుల సంఘానికి త్వరలో ఎన్నికలు

కర్నూలు(హస్పిటల్), మే 22: ఏపీ గవర్నమెంట్ నర్సెస్ అసోసియేషన్‌కు ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే నెలలో విడుదలవుతుందని సీనియర్ స్టాఫ్ నర్సు యుఎం శాంతి లత బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల నిర్వహణపై సమావేశం నిర్వహిస్తామన్నారు. హాస్పిటల్‌లోని నర్సుల సమస్యల గురించి తెలుసుకొంటామన్నారు. ఆరోగ్యశ్రీ ఇన్‌సెంటివ్స్ రెగ్యులర్‌గా ఇవ్వాలన్నారు. యూనిఫాం అలవెన్సు సరెండర్ లీవ్‌లు, జీపీఎఫ్ బిల్లుల బకాయిలను పరిష్క రించాలని కోరారు.

● **గ్రూప్ రాజకీయాలు తగవు:** ఆసుపత్రిలో కొందరు గ్రూపు రాజకీయాలు చేస్తూ ప్రశాంతమైన వాతావరణాన్ని కలుషితం చేస్తున్నారని నర్సెస్ అసోసియేషన్ నాయకురాలు డి. మంజులదేవి ఓ ప్రకటనలో తెలిపారు. ఎన్నికల కోడ్ ఉండటంతో సమావేశం నిర్వహించడం లేదని, త్వరలో హెడ్ నర్సులు, స్టాఫ్‌నర్సులు, కాంట్రాక్టు స్టాఫ్‌నర్సులతో కలిసి నిర్వహిస్తామన్నారు.

'భజరంగ్ దళ్ శౌర్య ప్రశిక్షణ వర్గను విజయవంతం చేయండి'


సమావేశమైన వీహెచ్‌పీ రాష్ట్ర కార్యదర్శి కాకర్ల రాముడు

కర్నూలు(కల్చరల్), మే 22: ఈనెల 26 నుంచి కర్నూలులో జరిగే భజరంగ్ దళ్ శౌర్య ప్రశిక్షణ వర్గను విజయవంతం చేయాలని విశ్వహిందూ పరిషత్ (వీహెచ్‌పీ) రాష్ట్ర కార్యదర్శి కాకర్ల రాముడు పిలుపునిచ్చారు. ప్రతి ఏడాది లాగే వేసవి కాలంలో జరిగే శిక్షణా తరగతులు ఈ ఏడాది కర్నూలు నగరంలో జరుగుతున్నాయని ఆయన తెలిపారు.

'చద్ది అన్నం' పై కవితల పోటీ

కర్నూలు(కల్చరల్), మే 22: నగరంలోని గణేశ్ సాహితీ సంస్థ ఆధ్వర్యంలో 'చద్ది అన్నం' పై కవితల పోటీ నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ అధ్యక్షుడు కొత్తూరు సత్యనారాయణ గుప్త ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీల్లో 16 నుంచి 25 ఏళ్ల యువత మాత్రమే పాల్గొనాలన్నారు. వివరాలకు సెల్ నెం. 94402 28999లో సంప్రదించాలని సూచించారు.

జోరుగా పందేలు ?

» టీడీపీ, వైసీపీ గెలుపు ఓటములపై పాణ్యం నియోజకవర్గంలో చర్చ
» సీట్ల మెజార్టీపై విడివిడిగా బెట్టింగ్‌లు



ఓర్వకల్లు, మే 22: ఎన్నికల ఫలితాలపై పాణ్యం నియోజకవర్గంలో జోరుగా పందేలు జరుగుతున్నాయి. ఈ బెట్టింగ్ ప్రధాన పార్టీల అభ్యర్థుల ఎంపిక నుంచే ఆరంభమయ్యాయి. టీడీపీ, వైసీపీ ఎవరి గెలుపు ఎలా ఉంటున్నది చర్చించుకుంటున్నారు. ఎన్నికల పోలింగ్ ముగిశాక పార్టీల గెలుపు ఓటములపై బెట్టింగ్‌లు మరింత ఊపందుకున్నాయి. పాణ్యం నియో జకవర్గంలోని పాణ్యం, గడివేముల, ఓర్వకల్లు, కల్లూరు మండలాల నాయకులు, ప్రముఖులు గెలుపుపై పందేలు కాస్తున్నారు. రాష్ట్రంలో టీడీపీ కూటమి అధికారంలోకి వస్తుందని, ఆ పార్టీ వర్గీయులు వైసీపీ అధికారం లోకి వస్తుందని ఆ పార్టీ సానుభూతిపరులు బెట్టింగులు పెడుతున్నారు. అంతేగాకుండా టీడీపీకి ఎన్ని వస్తాయి.. వైసీపీకి ఎన్ని వస్తాయి.. టీడీపీ మెజార్టీ ఎంత.. వైసీపీకి మెజార్టీ ఎంత..? చంద్రబాబు 2019 ఎన్నికల కన్నా.. ఇప్పుడు మెజార్టీ ఎక్కువ వస్తుందా.. తగ్గుతుందా అనే విషయాలపై నియోజకవర్గ వ్యాప్తంగా రచ్చబండలు, చెట్ల కింద, హోటళ్లలో, బస్టాండులో.. ఏ నలుగురు వ్యక్తులు కలిసినా ఆనోటా, ఈ నోటా చర్చలు చేసు కుంటున్నారు. అదేవిధంగా జిల్లా స్థాయిలో ఎన్ని స్థానాల్లో వైసీపీ, టీడీపీ ఎన్ని గెలుస్తుందన్న దానిపై పందేలు మొదలయ్యాయి. ముఖ్యంగా పందేలు కాసే వారు రాష్ట్ర వ్యాప్తంగా టీడీపీ కూటమి విస్తృతంగా ప్రచారం నిర్వహించిన సంక్షేమ పథకాలు పింఛన్, మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, లాండ్ టైటిలింగ్‌యాక్టు, బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీలకు 50ఏళ్లకే పింఛన్ అని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడంతో వారు ఎలా స్పందించి ఓట్లు వేసి ఉంటారో.. దీంతో ఎంత మెజార్టీ వస్తుందన్న దానిపై వైసీపీలో.. టీడీపీ, బీజేపీ, జనసేన కలయిక వల్ల టీడీపీ వైపే మొగ్గు చూపారు. వారు ఎంత మేర వైసీపీకి ఓటు వేశారో.. ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం అందించిన సంక్షేమ పథ కాల్లో ప్రజలు లబ్ధి పొంది ఏవిధంగా ఓటు వేశరాన్న దానిపై బేరీజు చేసుకుంటున్నారు. ఓ వైపు కూటమికి అన్నీ సీట్లు వస్తాయని.. టీడీపీ వారు సవాల్ చేస్తూ పందేలు వేస్తుండగా.. వైసీపీ వారు రాబోయే అధికారం మాదే అంటూ మరోవైపు సవాల్ విసురుతున్నారు. అయితే.. పాణ్యం నియోజకవర్గంలో దాదాపు 100 కోట్లకు పైగా పందేలు వేసినట్లు తెలుస్తోంది.

అట్టహాసంగా బండలాగు పోటీలు


బండను లాగుతున్న ఎద్దులు

కోడుమూరు (రూరల్), మే 22: మండలంలోని ముడుమలగుర్తిలో బండ లాగు పోటీలు అట్టహాసంగా జరిగాయి. గ్రామంలో లక్ష్మీనరసింహస్వామి ఉత్స వాలను పురస్కరించుకుని ఈ పోటీలు నిర్వహించారు. పోటీలకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి ఎద్దుల జతలు పాల్గొన్నాయి. మండలంలోని వెంకట గిరికి చెందిన ప్రసాద్ ఎద్దులు 5100 అడుగుల దూరం లాగి మొదటి స్థానంలో నిలిచాయి. ఉయ్యాలవాడ సుధాకర్ ఎద్దులు 5068 అడుగులతో రెండో స్థానం, క్రిష్ణాపురం, సల్కాపురం ఎద్దులు తర్వాత స్థానాలు దక్కించుకున్నాయి. మొదటి విజేతకు చాకలి నాగరాజు, సుదర్శన్ రూ40వేలు, రెండో విజేతకు క్రిష్ణాపురం శ్రీనివాసరెడ్డి రూ.30 వేలు, మూడో బహుమతి రూ.15 వేలు గ్రామస్థులు, నాల్గో బహుమతి రూ.10 వేలు సురకత్తుల రాముడు అందించారు.

● **నరసింహస్వామికి చక్రస్నానం:** ముడుమలగుర్తి గ్రామంలో లక్ష్మీనరసింహస్వామి వేడుకలలో భాగంగా చివరిరోజున చక్రస్నానం నిర్వహిం చారు. ఉదయం ఆలయంలో అభిషేకం, కుంకుమార్చన, నందికోలసేవ నిర్వహిం చారు. అనంతరం ఉత్సవమూర్తులను పల్లకిలో ఉంచి మేళతాళాల మధ్య హంద్రీ నదికి తీసుకెళ్లారు. అక్కడ పండితులు వేదమంత్రాలు పఠిస్తూ హంద్రీ జలాలతో చక్రస్నానం నిర్వహించారు.

మూగజీవాల సేవ దేవుడిచ్చిన వరం

మాజీ జేడీ రామచంద్రయ్య


శిక్షణ పూర్తి చేసుకున్న సిబ్బందితో అధికారులు

కర్నూలు(అగ్రికల్చర్), మే 22: మూగజీవాలకు అనారోగ్యం చేసినప్పుడు వాటి చెంతకు వెళ్లి సేవ చేసే అవకాశం రావడం ఆ దేవుడు ఇచ్చిన వరం అని పశుసంవర్థకశాఖ రిటైర్డు జేడీ రామచంద్రయ్య తెలిపారు. బుధవారం ఇటీవల ఆ శాఖలో అసిస్టెంట్ స్టాఫ్‌గా ఉద్యో గాలు పొందిన వారికి ఆ శాఖ ఉన్నతాధికారులు 45 రోజుల పాటు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ముగింపు సందర్భంగా ఏర్పాటైన సమా వేశంలో విశ్రాంత జేడీ రామచంద్రయ్యతో పాటు డిప్యూటీ డైరెక్టర్లు దుర్గా ప్రసన్నబాబు, హేమంత్ కుమార్, అసిస్టెంట్ డైరెక్టర్ సుధాకర్ రెడ్డి పాల్గొ న్నారు. కల్లూరు డివిజన్ అసిస్టెంట్ డైరెక్టర్ పార్థసారధి, డా.అరుణశ్రీ, రి సోర్స్ పర్సన్స్ శ్రీకాంత్ రెడ్డి, సతీష్ కుమార్, స్వాతి, సునీల్ పాల్గొన్నారు.

అధ్వానంగా చింతమానుపల్లె రహదారి


చింతమానుపల్లె రహదారి దుస్థితి

సి.బెళగల్, మే 22: మండలంలోని చింతమనుపల్లెకు వెళ్లే రహదారి గుంతలు పడి రాళ్లు తేలి అధ్వానంగా తయారైంది. ఈ రోడ్డును బాగు చేయాలని గతంలో అధికారులకు, నాయకులు విన్నవించినా పట్టిం చుకోలేదని గ్రామస్థులు వాపోతున్నారు. గతేడాది కోడుమూరు ఎమ్మెల్యే సుధాకర్ గడప గడప కార్యక్రమానికి వచ్చినప్పుడు గ్రామంలో సీసీరోడ్లు, మురుగుకాలువలు, తాగునీరు, రోడ్డు సౌక ర్యం లేక ఇబ్బంది పడు తున్నామని మొర పెట్టుకున్నాం. అయితే గడప గడప పూర్తి అయ్యే లోపు రోడ్డు బస్సు, మురుగుకాలు, తాగునీరు, సీసీరోడ్లు మంజూరు చేస్తా నని హామీ ఇచ్చారు, కాని ఇంతవరకు ఊసే లేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రహదారికి మరమ్మతులు చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.

వివాహిత ఆత్మహత్య

హొళగుంద, మే 22: మండల పరిధిలోని హెబ్బటం గ్రామానికి చెందిన కురువ ఉమ (28) ఇంట్లో ఉరివేసుకని ఆత్మహత్య చేసుకుంది. కుటుంబ సభ్యులు, పోలీసుల వివరాల మేరకు.. కర్ణాటక రాష్ట్రం, శిరుగుప్ప తాలుకా బలుకుంది గ్రామానికి చెందిన ఉమకు, హెబ్బటం గ్రామానికి చెందిన సందీప్‌తో ఐదేళ్ల క్రితం వివాహం జరిగింది. వారికి ఇద్దరు అబ్బాయిలు. భర్త బెంగళూరులో వలస కూలీగా జీవనం సాగిస్తు న్నాడు. ఈ నెల 13న జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఓటు వేసేందుకు బెంగళూరు నుంచి భార్యభర్తలు హెబ్బటం గ్రామానికి వచ్చారు. భార్యను ఇక్కడే వదిలి భర్త ఒక్కడే బెంగళూరు వెళ్లాడు. సందీప్ తండ్రి లక్ష్మన్నతో పాటు మృతురాలు ఉమ, ఆమె చిన్న కుమారుడు హెబ్బటంలోనే ఉం టున్నారు. బుధవారం ఇంట్లో ఎవ్వరూ లేని సమయంలో ఉమ ఉరి వేసు కొని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. భర్త, మృతురాలి తల్లిదండ్రులు బెంగళూరు నుంచి వచ్చాక వారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఉపాధి కూలీల ఆందోళన

● ఉపాధి హాజరులో అవకతవకలు
● ఫీల్డ్ అసిస్టెంట్ ఇంటిని ముట్టడించిన ఉపాధి కూలీలు

హొళగుంద, మే 22: ఉపాధి పనులకు హాజరయ్యే కూలీల విషయంలో ఫీల్డ్ అసిస్టెంట్, మేటీ అవకతవకలకు పాల్పడుతున్నారని గజ్జహళ్లి గ్రామానికి చెందిన ఉపాధి కూలీలు ఆందోళన వ్యక్తం చేశారు. బుధవారం ఫీల్డ్ అసిస్టెంట్ రంజాని ఇంటిని 500 మంది ఉపాధి కూలీలు ముట్టడించి, ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరు రోజులకు పని చేస్తే, కేవలం మూడు రోజుల కూలి మాత్రమే పడుతుందని, అది కూడా తక్కువ మొత్తంలో రోజుకు రూ.250 చొప్పున బ్యాంకు ఖాతాకు జమ చేస్తున్నారని తెలిపారు. ఫీల్డ్ అసిస్టెంట్ చేయాల్సిన పనులను సైతం మేటి ద్వారా చేయించడం పై కూలీలు ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే ఉపాధి పనులకు రానివారికి సైతం రోజుకు రూ.300 చొప్పున కూలీ డబ్బు వేయడం పై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కష్టపడి పని చేస్తున్న తమకు న్యాయం జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సదరు ఫీల్డ్ అసిస్టెంట్, మేటిలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయంపై ఏపీవో భక్తవత్సలంను వివరణ కోరగా ఫీల్డ్ అసిస్టెంట్, మేటిలపై పలు ఆరోపణలు వచ్చాయని, వాటిపై విచారణ చేస్తామని, ఉపాధి పనులకు వచ్చిన కూలీల హాజరు విషయంలో అవకత వకలకు పాల్పడినట్లు తెలిస్తే చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.


గజ్జెహళ్లిలో నిరసన వ్యక్తం చేస్తున్న ఉపాధి కూలీలు

ఏజెంట్ల ఏర్పాటుకు దరఖాస్తు చేసుకోవాలి: ఆర్ఓ

కర్నూలు(న్యూసిటీ), మే 22: ఎన్నికల పోటీలో ఉన్న అభ్యర్థులు కౌంటింగ్‌కు సంబంధించిన ఏజెంట్ల ఏర్పాటుకు ఈనెల 30వ తేదీలోగా దరఖాస్తు చేసుకో వాలని కర్నూలు అసెంబ్లీ రిటర్నింగ్ అధికారి ఎ.భార్గవతేజ రాజకీయ పార్టీ ప్రతినిధులకు తెలియజేశారు. బుధవారం కార్యాలయంలోని పాతకౌన్సిల్ హాలులో నియోజకవర్గ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావే శం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ఓ భార్గవతేజ మాట్లాడుతూ రాయలసీమ యూనివర్సిటీలో జరిగే ఓట్ల లెక్కింపునకు ఏజెంట్ల ఏర్పాటు కోసం 30న సాయంత్రం 5 గంటల లోపు ఫారం-18 ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తు చేసుకున్న ఏజెంట్లకు ఫొటోతో ఐడెంటిటీ కార్డు ఇస్తామన్నారు. కౌంటింగ్‌కు సంబంధించి పోస్టల్ బ్యాలెట్ లెక్కించడానికి ప్రత్యేక గదిలో 4 టేబుళ్లు ఏర్పాటు చేశామని, నలుగురు ఏజెంట్లను నియమిం చుకోవచ్చునని అన్నారు. అదేవిధంగా కౌంటింగ్‌కు సంబంధించి 14 టేబుళ్లకు 14 మందిని ఏజెంట్లను ఏర్పాటు చేసుకోవచ్చన్నారు. ఏజెంట్లు అందరూ కౌంటింగ్‌కు గంట ముందు సెంటర్‌కు చేరుకోవా లన్నారు. సెంటర్లలోకి సెల్‌ఫోన్స్/ఎలక్ట్రానిక్ పరికరాలను తీసుకురావద్దన్నారు. పోటీలో ఉండే అభ్యర్థులు ఏజెంట్లకు అవగాహన కల్పించి పంపించాలని ప్రతి నిధులకు ఆర్ఓ సూచించారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ చల్లా కళ్యాణి, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి మోహన్‌కుమార్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఆర్ఓ భార్గవతేజ

తెలంగాణ మద్యం స్వాధీనం


పోలీసులు స్వాధీనం చేసుకున్న తెలంగాణ మద్యం

సి.బెళగల్, మే 22: మండలంలోని పోలకల్లు గ్రామానికి చెందిన బత్తిని రంగన్న తెలంగాణకు చెందిన మద్యాన్ని తీసుకుని వస్తుండగా పోలకల్లు దగ్గర తన సిబ్బందితో కలిసి రంగన్న వద్ద ఉన్న ఐదు బాక్స్‌ల తెలంగాణ మద్యాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అతడిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు.

'ఎంపీఈవోలు అందుబాటులో ఉండాలి'

సి.బెళగల్, మే 22: ఎంపీఈవోలు రైతులకు అందు బాటులో ఉండాలని ఏవో మల్లేష్‌కుమార్ సూచించారు. బుధవారం మండలంలోని ఇనగండ్ల, గుండ్రేవుల గ్రామాల్లోని రైతు భరోసా కేంద్రాలను ఆయన తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఏవో మాట్లాడుతూ ఖరీఫ్‌లో రైతులకు ప్రభుత్వం అందజేసే సబ్సిడీ విత్త నాలు, జిలుగ కావాలసిన రైతులు ఎంపీఈవోలను సంప్రదించా లన్నారు. ఏవో వెంట ఎంపీఈ వోలు సిద్దు, వెంకటేశ్, ఈశ్వర్ ఉన్నారు.


రికార్డులను పరిశీలిస్తున్న ఏవో మల్లేష్‌కుమార్

రాఘవేంద్రుని సన్నిధిలో ప్రముఖులు

మంత్రాలయం, మే 22: మంత్రాలయం రాఘవేంద్ర స్వామి దర్శ నార్థం తమిళనాడు రాష్ట్ర చిన్న పరిశ్రమల శాఖమంత్రి టీఎం అన్నా భర్సాన్, కర్నూలు జిల్లా న్యాయాధికారి జస్టిస్ శ్రీనివాసరావు బుధవారం రాత్రి వేర్వేరు సమయాల్లో రాఘవేంద్ర స్వామిని దర్శించుకున్నారు. మహాముఖ ద్వారం వద్ద వీరికి మేనేజర్లు ఎస్ కే శ్రీనివాసరావు, వెంకటేష్ జోషి, శ్రీపతి ఆచార్, ఐపీ నరసింహామూర్తి ఘన స్వాగతం పలికారు. గ్రామదేవత మంచాలమ్మను దర్శించుకుని రాఘవేంద్ర స్వామి మూల బృందావనానికి పూజలు చేశారు. అనంతరం మఠం పండితులు శేషవ స్త్రం, ఫల, పుష్ప, మంత్రాక్షింతలు, పరిమళ ప్రసాదం ఇచ్చి ఆశీర్వదించారు. వీరు బుధవా రం రాత్రి మంత్రాలయంలోనే బస చేశారు. వీరి వెంట ఎస్ఐ గోపినాథ్, ఏఎస్ఐ ఆనంద్ రెడ్డి, బిందు మాధవ్, వ్యాసరాజచార్ ఉన్నారు.

నేడు పీఠాధిపతి 12వ పట్టాభిషేక మహోత్సవం

మంత్రాలయం, మే 22: మంత్రాలయం రాఘవేంద్రస్వామి మఠం పీఠాధిపతి సుబుధేంద్రతీర్థులు 12వ పట్టాభిషేక మహోత్సవం గురువారం వైభవంగా నిర్వహించనున్నారు. బెంగళూరులోని పొమానపురం రాఘ వేంద్రస్వామి మఠం బ్రాంచిలో అక్కడే అర్చకులు మంత్రాలయం అర్చ కులు, పండితులు, అధికారులు, భక్తుల మధ్య పీఠాధిపతి సుబుధేంద్ర తీర్థుల పట్టాభిషేక మహోత్సవం నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. 12 ఏళ్ల క్రితం కర్ణాటకలోని హోసరుత్తిలో అప్పటి పీఠాధిపతి సుయతీంద్రతీర్థులు మే 23న పట్టాభిషేకం చేసి రాఘవేంద్రస్వామి మఠా నికి పీఠాధిపతిగా నియమించారు. ఈ12 ఏళ్ల శుభసందర్భంగా భక్తులు, మఠం అధికారులు పీఠాధిపతికి ముత్యాలు, పుష్పాలతో అభిషేకించి తులా భారం వేయనున్నారు.

గంజాయి రవాణాపై కఠిన చర్యలు తీసుకోవాలి

ఆదోని టౌన్, మే 22: మండలంలోని సంతేకూడ్లూరు గ్రామం నుంచి దాదాపు రూ. రెండు కోట్ల విలువచేసే గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకోవడం ఆందోళన కలిగిస్తోందని కాంగ్రెస్ పార్టీ కర్నూలు జిల్లా మైనారిటీ సెల్ చైర్మన్ ఎండీ నూర్ అహ్మద్ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఇటీవల ఆదోని డివిజన్‌లో కూడా గంజాయి రవాణా కావడంతో పట్టణ ప్రాంతాలకు చెందిన యువకులతోపాటు గ్రామీణ ప్రాంతాల ప్రజలు కూడా గంజాయి మత్తుకు బానిసలు అయ్యే ప్రమాదం ఉందన్నారు. కర్ణాటక రాష్ట్ర సరిహద్దులో ఉన్న ఆదోని డివిజన్ ప్రాంతంలో గంజాయి రవాణాతో పాటు సరిహద్దు ప్రాంతాలలో గంజాయి సాగుపై కూడా నిఘా ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు.

అల్లర్లకు పాల్పడితే చర్యలు: ఎస్ఐ


రాజకీయ పార్టీల నాయకులతో మాట్లాడుతున్న ఎస్ఐ తిమ్మారెడ్డి

సి.బెళగల్, 22: ఎన్నికల కౌంటింగ్ అనంతరం అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ తిమ్మారెడ్డి హెచ్చరించారు. బుధవారం మండలంలోని మారందొడ్డి, బ్రాహ్మణదొడ్డి, బురాన్‌దొడ్డి, బ్యాథోలి, క్రిష్ణదొడ్డి గ్రామాల్లో రాజకీయ పార్టీల నాయకులతో మాట్లాడారు. జూన్ 4 తేదీన సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ అనంతరం టీడీపీ, వైసీపీ నాయకులు బాణా సంచా పేల్చడం, మోటార్ బైకులతో శబ్దం చేయడం వంటివి చేస్తే ఊరుకోమన్నారు. ఎస్ఐ వెంట హెడ్ కానిస్టే బుళ్ల తిమ్మప్ప, చెంచన్న, పోలీసులు దస్తగిరి, సుదర్శన్ ఉన్నారు.

సంఘాల్లో పని చేసే ఉద్యోగులకు 62 ఏళ్ల సర్వీసు

హైకోర్టు తీర్పుపై హర్షం

కర్నూలు(అగ్రికల్చర్), మే 22: రాష్ట్రంలోని వ్యవసాయ పరపతి సంఘాల్లో పని చేస్తున్న ఉద్యోగులకు ఇతర ప్రభుత్వ విభాగాల్లో పని చేస్తున్న ఉద్యోగుల మాదిరి 62 ఏళ్ల సర్వీసును వర్తింపజేయాలని హైకోర్టు తీర్పు ఇవ్వడంపై ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల్లో పని చేస్తున్న ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు. ఇప్పటి దాకా వివిధ ప్రభుత్వ శాఖల్లో పని చేస్తున్న ఉద్యోగులతో పాటు తమకు 62 సంవత్సరాల సర్వీసును వర్తింపజేయకుండా ప్రభుత్వం వ్యత్యాసం చూపడం దారుణమని, వెంటనే తమకు న్యాయం చేసేలా చర్యలు తీసుకోవాలని ఇటీవల ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం రాష్ట్ర నాయకులు హైకోర్టును ఆశ్రయించారు. దీంతో 62 సంవత్సరాల పదవీ కాలాన్ని అమలు చేయాలని కోర్టు తీర్పు ఇచ్చిందని సంఘం జిల్లా అధ్యక్షుడు రామక్రిష్ణ తెలిపారు.

ఉల్లి ఎగుమతులపై నిషేధం ఎత్తివేత


కర్నూలు మార్కెట్ యార్డుకు రైతులు తెచ్చిన ఉల్లి

కర్నూలు(అగ్రికల్చర్), మే 22: ఉల్లి ఎగుమతులపై కేంద్ర ప్రభుత్వం ఆరు నెలల కిందట నిషేధం విధించింది. దీంతో ఏపీ రాష్ట్రంలో ఉల్లి పంటను అత్యధికంగా సాగు చేస్తున్న జిల్లా రైతులకు తీవ్ర నష్టం జరిగింది. గతంలో దేశంలోని ఢిల్లీ, పశ్చిమ బెంగాల్, కర్నాటక, తమిళనాడు తదితర రాష్ట్రాలకే కాకుండా బంగ్లాదేశ్, పాకిస్తాన్, శ్రీలంక తదితర దేశాలకు ఉమ్మడి జిల్లాలోని రైతులు ఉల్లిని పెద్ద ఎత్తున ఎగుమతి చేసేవారు. అయితే ఆరు నెలల కిందట ఉల్లి ధరలు పెరగడంతో విదేశాలకు ఎగుమతిని కేంద్ర ప్రభుత్వం నిషేధించి ధరల నియంత్రణకు నిర్ణయం తీసుకుంది. ప్రపంచ వ్యాప్తంగా ప్రజల ఆహార అలవాట్లు మారుతున్నప్పటికీ ఉల్లిని మాత్రం ప్రతి ఒక్కరూ తమ ఆహారంలో తప్పనిసరిగా వాడుతున్నారు. దీంతో ఉల్లికి డిమాండ్ పెరిగింది. ప్రపంచ ఉల్లి సాగులో చైనా తర్వాత ఇండియానే అధిక విస్తీర్ణంలో సాగు చేస్తుంది. భారతదేశంలో రకరకాల వాతావరణ పరిస్థితులు నెలకొని ఉండటం ఉల్లి సాగుకు అనుకూలంగా మారింది. ప్రధానంగా మహారాష్ట్ర తర్వాత ఆంధ్రప్రదేశ్‌లో.. అందులోనూ ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఉల్లిని ఎక్కువగా సాగు చేస్తున్నారు. ఖరీఫ్‌లో ఉల్లి పంటను జూన్, జూలై మాసాల్లో విత్తుతుండగా.. అక్టోబరు, నవంబరు నెలలో ఆ పంట రైతుల చేతికి వస్తుంది. రబీ విషయానికి వస్తే.. అక్టోబరు, నవంబరులో సాగు చేస్తే.. మార్చి, ఏప్రిల్ నెలల్లో పంట చేతికి వస్తుంది. ఖరీఫ్‌తో పోలిస్తే రబీలో పండే ఉల్లి నిల్వ చేసేందుకు అనుకూలం. క్రమక్రమంగా ఉల్లి సాగు రైతులకు కష్టాలతో పాటు నష్టాలను కూడా తెచ్చి పెడుతోంది. ఉమ్మడి జిల్లాలో దాదాపు 30వేల హెక్టార్లలో ఉల్లి పంటను రైతులు సాగు చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం ఉల్లి ఎగుమతులను నిషేధిస్తూ ఇటీవల నిర్ణయం తీసుకుంది. మహారాష్ట్రతో పాటు ఉమ్మడి కర్నూలు జిల్లాలో కేంద్రం తీసుకున్న నిర్ణయంతో ఉల్లి ఎగుమతులు పెరిగి ఉమ్మడి జిల్లాలో సాగవుతున్న ఉల్లికి డిమాండ్ పెరుగుతుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

రాఘవేంద్రుని సన్నిధిలో తమిళనాడు మంత్రి, జిల్లా జడ్జీ

మంత్రాలయం, మే 22 : మంత్రాలయం రాఘవేంద్ర స్వామి దర్శనార్థం తమిళనాడు రాష్ట్ర చిన్న పరిశ్రమల శాఖమంత్రి టీయం అన్బా భర్సాన్, కర్నూలు జిల్లా జడ్జి జస్టిస్ శ్రీనివాసరావు బుధవారం రాత్రి వేర్వేరు సమయాల్లో రాఘవేంద్ర స్వామిని దర్శించుకున్నారు. మహాముఖ ద్వారం వద్ద వీరికి మేనేజర్లు ఎస్ కే శ్రీనివాసరావు, వెంటేష్ జోషి, శ్రీపతి ఆచార్, ఐపీ నరసింహామూర్తి ఘనంగా స్వాగతం పలికారు. గ్రామదేవత మంచాలమ్మను దర్శించుకుని రాఘవేంద్ర స్వామి మూల బృందావనంకు విశేష పూజలు చేశారు. అనంతరం మఠం పండితులు శేషవస్త్రం, ఫల, పుష్ప, మంత్రాక్షితలు, పరిమళ ప్రసాదం ఇచ్చి ఆశీర్వదించారు. వీరు బుధవారం రాత్రి మంత్రాలయంలోనే బస చేశారు. వీరి వెంట ఎస్ఐ గోపినాథ్, ఏఎస్ఐ ఆనంద్ రెడ్డి, బిందు మాధవ్, వ్యాసరాజ చార్, రంగాస్వామి ఉన్నారు.

గంజాయి రవాణా పై కఠిన చర్యలు తీసుకోవాలి

ఆదోని టౌన్, మే 22: మండలంలోని సంతేకూడ్లూరు గ్రామం నుంచి దాదాపు రూ. రెండు కోట్ల విలువచేసే గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకోవడం ఆందోళన కలిగిస్తోందని కాంగ్రెస్ పార్టీ కర్నూలు జిల్లా మైనారిటీ సెల్ చైర్మన్ ఎండీ నూర్ అహ్మద్ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో ఆదోని డివిజన్‌లో కూడా గంజాయి రవాణా కావడంతో పట్టణ ప్రాంతాలకు చెందిన యువకులతో పాటు గ్రామీణ ప్రాంతాల ప్రజలు కూడా గంజాయి మత్తుకు బానిసలు అయ్యే ప్రమాదం ఉందన్నారు. కర్ణాటక రాష్ట్ర సరిహద్దులో ఉన్న ఆదోని డివిజన్ ప్రాంతంలో గంజాయి రవాణాతో పాటు సరిహద్దు ప్రాంతాలలో గంజాయి సాగుపై కూడా నిఘా ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

ఫీజు లేకుండానే పది సప్లిమెంటరీ పరీక్షలకు అవకాశం

మద్దికెర, మే 22: మార్చిలో పదవ తరగతి ఫెయిలైన విద్యార్థులంతా ఎలాంటి ఫీజు లేకుండా తిరిగి సప్లిమెంటరీ పరీక్షలు రాసుకునే విధంగా ప్రభుత్వం అవకాశం కల్పించిందని మండల విద్యాధికారి రంగస్వామి తెలిపారు. ఈ నెల 24 నుంచి పదవ తరగతి సప్లిమెంటరీ పరీక్షలకు గత మార్చిలో హాజరు కానీ, ఫెయిలైన విద్యార్థులందరూ పరీక్ష ఫీజు చెల్లించకపోయినా పరీక్షలు రాయడానికి ప్రభుత్వం అవకాశం ఇచ్చిందన్నారు. హాల్‌టికెట్లు ఆన్‌లైన్‌లో పొందాలన్నారు. పరీక్ష కేంద్రం పత్తికొండ కేంద్రంగా పరీక్షలు రాయాల్సి ఉంటుందన్నారు. 24వ తేదీ నుంచి జూన్ 2వ తేదీ వరకు పరీక్షలు జరుగుతాయని పేర్కొన్నారు.

నేడు పీఠాధిపతి 12వ పట్టాభిషేక మహోత్సవం

మంత్రాలయం, మే 22: మంత్రాలయం రాఘవేంద్రస్వామి మఠం పీఠాధిపతి సుబుధేంద్రతీర్థులు 12వ పట్టాభిషేక మహోత్సవం గురువారం వైభవంగా నిర్వహించనున్నారు. బెంగుళూరులోని పౌమానపురం రాఘవేంద్రస్వామి మఠం బ్రాంచిలో అక్కడే అర్చకులు మంత్రాలయం అర్చకులు, పండితులు, అధికారులు, భక్తుల మధ్య పీఠాధిపతి సుబుధేంద్రతీర్థుల పట్టాభిషేక మహోత్సవం నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. 12 ఏళ్ల క్రితం కర్ణాటకలోని హోసరుత్తిలో అప్పటి పీఠాధిపతి సుయతీంద్రతీర్థులు మే 23న పట్టాభిషేకం చేసి రాఘవేంద్రస్వామి మఠానికి పీఠాధిపతిగా నియమించారు. ఈ 12 ఏళ్ల శుభసందర్భంగా భక్తులు, మఠం అధికారులు పీఠాధిపతికి ముత్యాలు, పుష్పాలతో అభిషేకించి తులాభారం వేయనున్నారు.

వివాహిత ఆత్మహత్య

హొళగుంద, మే 22: మండల పరిధిలోని హెబ్బటం గ్రామానికి చెందిన కురువ ఉమ (28) ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. కుటుంబసభ్యులు, పోలీసుల వివరాల మేరకు.. కర్ణాటక రాష్ట్రం, శిరుగుప్ప తాలుక, బలుకుంది గ్రామానికి చెందిన ఉమకు, హెబ్బటం గ్రామానికి చెందిన సందీప్‌తో ఐదేళ్ల క్రితం వివాహం జరిగింది. వారికి ఇద్దరు అబ్బాయిలు. భర్త బెంగళూరులో వలస కూలీగా జీవనం సాగిస్తున్నాడు. ఈ నెల 13న జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఓటు వేసేందుకు బెంగళూరు నుంచి భార్యభర్తలు హెబ్బటం గ్రామానికి వచ్చారు. భార్యను ఇక్కడే వదిలి భర్త ఒక్కడే బెంగళూరు వెళ్లాడు. సందీప్ తండ్రి లక్ష్మన్నతో పాటు మృతురాలు ఉమ, ఆమె చిన్న కుమారుడు హెబ్బటంలోనే ఉంటున్నారు. బుధవారం ఇంట్లో ఎవ్వరూ లేని సమయంలో ఉమ ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. భర్త, మృతురాలి తల్లిదండ్రులు బెంగళూరు నుంచి వచ్చాక వారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఖరీఫ్ ముంచుకొస్తున్నా..

విత్తన ఊసేదీ?

- రైతుభరోసా సేవల్లో నిరాశ
- ఆర్బీకేల్లో కానరానీ ఎరువులు, విత్తనాలు, పురుగు మందులు
- 600 క్వింటాళ్ల వేరుశనగ విత్తనాలు అవసరం కాగా.. 200 క్వింటాళ్ల కేటాయింపు


కోసిగి మండలంలో వ్యవసాయ పనుల్లో నిమగ్నమైన రైతులు

కోసిగి మే 22: చెప్పే మాటలకు, చేసే పనులకు పొంతన ఉండదనే విషయం వైసీపీ పాలన ప్రారంభంలోనే రైతులకు అర్థమైపోయింది. ఆర్బీకేల ద్వారా సాగు సలహాలు, సేవలు అందకపోయినా అన్ని రకాల ఎరువులు, విత్తనాలు అందుబాటులో లేకపోయినా ప్రకృతి వైపరీత్యాల నుంచి ఉత్పత్తుల రక్షణకు ముఖం చాటేసినా రైతులు పంటి దిగువన భరించారు. ఖరీఫ్ పంటల సాగు దగ్గర పడుతున్నా అధికార యంత్రాంగం రైతులకు రాయితీ వేరుశనగ విత్తనాల పంపిణీలో నిర్లక్ష్యం వహిస్తోందని కోసిగి మండలంలోని రైతులు విచారం వ్యక్తం చేస్తున్నారు. సార్వత్రిక ఎన్నికల సందర్భంగా అటు అధికారులు, ఇటు పాలకులు తీరిక లేకుండా ఉండటం వల్ల రైతులకు అందించే రాయితీ విత్తనాలు మరిచిపోయారనే ప్రశ్నలు రైతుల్లో మొదలవుతున్నాయి. కోసిగి మండలంలో దాదాపు 1500 ఎకరాలకు పైగా వేరుశనగ పంటను రైతులు వర్షాధారణ, బోరుబావుల కింద సాగు చేస్తున్నారు. మండలానికి సుమారు 600 క్వింటాళ్ల మేర వేరుశనగ విత్తనాలు అవసరం కాగా.. ఇప్పటి వరకు కోసిగి మండలానికి 220 క్వింటాళ్లు మాత్రమే అలాట్ అయినట్లు మండల ఏవో రాజు తెలిపారు. ఖరీఫ్ కాలం ముంచుకు వస్తుండటంతో నేటికి మండల కేంద్రమైన కోసిగితో పాటు మండల పరిధిలోని గ్రామాల్లో ఉన్న ఆర్బీకేలకు ఇంత వరకు సబ్సిడీ వేరుశనగ విత్తనాలు చేరలేదు. దీంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. గత ఏడాది 400 క్వింటాళ్ల వేరుశనగ విత్తనాలు కోసిగి మండలానికి అలాట్ కాగా, ఈ ఏడాది 220 క్వింటాళ్లు మాత్రమే అలాట్ కావడంతో మండలంలోని రైతులు వ్యవసాయ శాఖ అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. క్వింటం వేరుశనగ ధర రూ.9,500 కాగా, ప్రభుత్వ సబ్సిడీ 40 కేజీలకు రూ.3,800 సబ్సిడీ పోగా.. రూ.5,700 ప్రకారం రైతులకు అందిస్తున్నట్లు వ్యవసాయ అధికారులు చెబుతున్నారు. ఏదీ ఏమైనాప్పటికీ రైతులు మాత్రం తీవ్ర నిరాశలో ఉన్నారు. మంత్రాలయం నియోజకవర్గంలోని కోసిగి, కౌతాళం, పెద్దకడుబూరు, మంత్రాలయం మండలాల్లో సైతం రైతులకు వేరుశనగ విత్తనాలు నేటికీ అందకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఆర్బీకేల్లో విత్తనాలు లేక రైతులు వ్యవసాయ మార్కెట్లకు వెళ్లి అధిక మొత్తం డబ్బు ఖర్చు పెట్టి విత్తనాలను కొనుగోలు చేస్తున్నారు. మరి కొందరు రైతులు వేరుశనగ విత్తనాలు లేక పత్తి విత్తనాలు కొనుగోలు చేసి వాటిని పొలాల్లో విత్తుతున్నారు. ఇప్పటికైనా వ్యవసాయ శాఖ అధికారులు ప్రతి మండలానికి 800 క్వింటాళ్ల వేరుశనగ విత్తనాలు రైతులకు పంపిణీ చేసేలా చూడాలని నియోజకవర్గంలోని రైతులు కోరుతున్నారు.

అభ్యర్థుల్లో ఉత్కంఠ



- భారీగా పెరిగిన ఓటింగ్ శాతం
- మహిళల తీర్పు ఏ పార్టీ వైపో..?
- గెలుపోటములు నిర్ణయించనున్న ఆ రెండు మండలాలు
- ఎక్కడ చూసినా ఇదే చర్చ
- కొనసాగుతున్న బెట్టింగులు

ఆలూరు, మే 22: అసెంబ్లీ ఎన్నికలు ముగిసి 10 రోజులు అవ్వడంతో.. కౌంటింగ్ దగ్గర పడుతుండటంతో గెలుస్తామా... ఓడిపోతమా...? అనే ఉత్కంఠ టీడీపీ, వైసీపీ అభ్యర్థిలోను, క్యాడర్‌లోనూ నెలకొంది. కౌంటింగ్ దగ్గర పడుతుండటంతో ఆలూరు నియోజకవర్గంలో ఎక్కడ చూసినా ఇదే చర్చ జరుగుతోంది. మరో వైపు ఏ గ్రామంలో ఎంత మేర పోలింగ్ అయ్యింది.. ఆయా పార్టీలకు ఎన్ని ఓట్లు పడి ఉంటాయనే అంచనాలను ఇప్పటికే అభ్యర్థులు వేసుకున్నారు.

● భారీగా పెరిగిన పోలింగ్ శాతం

ఆలూరు అసెంబ్లీ పరిధిలోని ఆరు మండలాల్లో జరిగిన పోలింగ్ శాతం 80.73 గత రెండు పర్యాయాలు జరిగిన ఓటింగ్ శాతాన్ని చూస్తే ఈసారి ఓటింగ్ శాతం పెరిగింది. ఓటర్లలో అవగాహన రావడంతో, వివిధ ప్రాంతాల నుంచి సొంత గ్రామాలకు వచ్చి ఓటు హక్కును వినియోగించుకున్నారు.

● మహిళ ఓటర్ల తీర్పు ఏ పార్టీకి

ఓటింగ్ ఆరంభం నుంచే మహిళ ఓటర్లు ఉత్సాహంగా ఓటు వేసేందుకు పెద్ద ఎత్తున తరలివచ్చారు. అయితే ఆ ఓట్లు ఏ పార్టీ వైపు వేశారు. అన్నది టీడీపీ, వైసీపీ అభ్యర్థులను టెన్షన్‌కు గురిచేస్తోంది. తమ పార్టీ పథకాలు, మేనిఫెస్టో మహిళలకు మేలు చేసే విధంగా ఉందని, తప్పకుండా టీడీపీకు అనూకులంగా ఉండవచ్చని టీడీపీ నేతలు భావిస్తున్నారు. మరోవైపు వైసీపీ నాయకులు సైతం తమ పార్టీ మహిళలకు అందించిన సంక్షేమ పథకాలే విజయం చేకూరుస్తాయని ధీమాతో ఉన్నారు.

● మెజారిటీ మన పార్టీకే... హామీ ఇస్తున్న కార్యకర్తలు

పోలింగ్‌లో మన పార్టీకే మెజార్టీ.. మా గ్రామంలో, మండలంలో అత్యధిక మెజార్టీ వస్తుందని, ఆయా పార్టీల కార్యకర్తలు, నాయకులు అభ్యర్థులకు భరోసా ఇస్తున్నారు. గ్రామాల్లో బూతుల వారిగా లెక్కల వేసి మరీ చెబుతున్నారు. దీంతో అభ్యర్థులు వారి మాటలను పరిగణలోకి తీసుకొని, గెలుపు పై టీడీపీ అభ్యర్థి వీరభద్ర గౌడ్, వైసీపీ అభ్యర్థి విరుపాక్షి ధీమాతో ఉన్నారు.

● ఆ రెండు మండలాల ఓట్లే కీలకం

ఆలూరు నియోజకవర్గంలో ఇప్పటి వరకు జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో అభ్యర్థుల గెలుపు ఓటములను దేవనకొండ, అస్పరి మండలాల ఓటర్లు నిర్ణయిస్తారు. నియోజకవర్గంలో అత్యధికంగా 58,358 ఓట్లు ఉండగా, 43,094 ఓట్లు పోల్ అయ్యాయి.. ఈ రెండు మండలాల్లో ప్రజలు ఏ పార్టీకి మొగ్గు చూపారో తెలియక టీడీపీ, వైసీపీ వర్గాల్లో అయోమయం నెలకొంది. మన పార్టీకే ఓట్లు పడి ఉండొచ్చని ఇరుపార్టీల అభ్యర్థులు ధీమాతో ఉన్నారు. అభ్యర్థులు... అయితే ఓటరు ఏ పార్టీకు మొగ్గు చూపారో... ప్రజలు ఎవ్వరికీ పట్టం కట్టబోతున్నారో... ఫలితాల వరకు వేచి చూడాల్సిందే. మరో వైపు టీడీపీ, వైసీపీ అభ్యర్థుల గెలుపు ఓటములపై జోరుగా బెట్టింగ్‌లు సాగుతున్నాయి.

మద్దికెరలో ఎక్స్‌ప్రెస్ రైళ్లకు హోల్టింగ్ ఎప్పుడో..?

● అధికారుల చుట్టూ తిరుగుతున్నా ఫలితం లేదు



మద్దికెర, మే 22: మద్దికెర రైల్వేస్టేషన్‌లో ఎక్స్‌ప్రెస్ రైళ్లకు హోల్డింగ్ సౌకర్యం లేక ఉన్న రైళ్లను మహబూబ్‌నగర్‌లో జరిగే పనుల కారణంగా అధికారులు తరుచూ తాత్కాలికంగా రద్దు చేస్తున్నారు. దీంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మద్దికెర రైల్వేస్టేషన్‌లో ఎక్స్‌ప్రెస్ రైళ్లకు నిలుపుదల లేకపోవడంతో ప్రజలు గుంతకల్లుకు వెళ్లి పట్టణ ప్రాంతాలకు వెళ్తున్నారు. పలుమార్లు ధర్నాలు, ఎమ్మెల్యేలు, ఎంపీల ద్వారా రైల్వే డివిజన్ మేనేజర్‌కు సెంట్రల్ బోర్డుకు వినతులు పంపినప్పటికీ ఫలితం మాత్రం కనిపించలేదు. కరోనాకు ముందు అన్ని ఎక్స్‌ప్రెస్ రైళ్లను నిలుపుదల చేసేవారు. కరోనా నుంచి ఎక్స్‌ప్రెస్ రైళ్లను మద్దికెర రైల్వేస్టేషన్‌లో నిలుపుదల ఎత్తివేయడంతో రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. గుంతకల్లు నుంచి మద్దికెర మీదుగా విజయవాడ, అమరావతి ఎక్స్‌ప్రెస్ గుంతకల్లు నుంచి మద్దికెర మీదుగా హౌరా ఎక్స్‌ప్రెస్ అమరావతి గుంతకల్లు నుంచి మద్దికెర మీదుగా కాచిగూడ ఎక్స్‌ప్రెస్ రైళ్లను మద్దికెరలో నిలుపుదల చేసేవారు. గత ఏడాది ఎక్స్‌ప్రెస్ రైళ్ల నిలుపుదలపై ఎంపీ డాక్టర్ సంజీవకుమార్ కూడా బురుజుల గ్రామానికి వచ్చినప్పుడు మద్దికెర ఎంపీపీ అనితా యాదవ్, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ యాదవ్, ఎక్స్‌ప్రెస్ నిలుపుదల పై వాగ్వాదానికి దిగారు. రైళ్లను ఆపనప్పుడు పదవులు ఎందుకు అంటూ నిలదీశారు. అలాగే ఆపద్బాంధవ సేవా సమితి అధ్యక్షుడు చొక్కా సునీల్ కుమార్ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ కూడా చేపట్టారు. అంతేగాక రైల్వేబోర్డు చైర్‌పర్సన్‌కు కూడా వినతి పత్రం పంపారు. మద్దికెర మండలం నుంచి ఎక్కువ శాతం హైదరాబాదు, బెంగుళూరు, విజయవాడ ప్రాంతాలకు వెళ్తుంటారు. ఎక్స్‌ప్రెస్ రైళ్ల నిలుపుదల లేకపోవడంతో ప్రజలు గుంతకల్లుకు వెళ్లి ఇబ్బందులు పడుతూ ప్రయాణాలు సాగిస్తున్నారు. రెండేళ్లగా రైళ్ల నిలుపుదల కోసం ఆందోళనలు చేస్తున్నా ఫలితం లేదు. కర్నూలు ఎంపీగా పోటీ చేసిన పంచలింగాల నాగరాజును కూడా ప్రజలు ఎక్స్‌ప్రెస్ రైళ్ల నిలుపుదల చేసేలా చూడాలని కోరారు.

డెంగీ బాధిత కుటుబాలను సందర్శించిన రాష్ట్ర బృందం


డెంగీ బాధితులతో మాట్లాడుతున్న రాష్ట్ర బృందం అధికారులు

దేవనకొండ, మే 22: కరివేములలో డెంగీ జ్వరం బారిన పడ్డ కుటుంబాలను డెంగీ-మలేరియా రాష్ట్ర తనిఖీ అధికారులు బుధవారం పరామర్శించారు. రాష్ట్ర తనిఖీ బృందం సభ్యులు కొండారెడ్డి, రామచంద్ర గ్రామంలో తిరుగుతూ డెంగీ ప్రబలడానికి కారణాలు తెలుసుకున్నారు. డెంగీ బారిన పడిన కుటుంబాలలో పిల్లల పరిస్థితులు తీసుకొని జాగ్రత్తలు సూచించారు. మండలంలో జ్వర బాధితులు ఉంటే రక్త నమునాలను సేకరించి ల్యాబ్‌కు పంపాలన్నారు. లార్వా నివారణకు గ్రామాలలో స్వచ్ఛత ప్రమాణాలను పాటించి, వ్యాధులు ప్రబలకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని స్థానిక సిబ్బందికి సూచించారు. జిల్లా మలేరియా అధికారి చంద్రశేకర్, సబ్‌యూనిట్ అధికారి సాయిబాబా, సూపర్‌వైజర్ రంగస్వామి, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

సెల్ హ్యాక్ చేసి రూ 2.85 లక్షలు స్వాహా

ఎమ్మిగనూరు టౌన్, మే 22 : ఎమ్మిగనూరు పట్టణంలో సైబర్ నేరగాళ్లు చెలరేగిపోతున్నారు. స్థానిక ఎన్టీఆర్ కాలనీకి చెందిన నూరుల్లా, మునెప్పనగర్‌కి చెందిన సుజనకూమారి వీరి బ్యాంకు ఖాతా నుంచి రూ2,43,800 కొట్టేసిన సంఘటన తాజాగా వెలుగులోకి వచ్చింది. బాధితుల వివరాల మేరకు.. రియల్ ఎస్టేట్ వ్యాపారం చెసుకుంటున్న నూరుల్లా రెండు ఆర్‌బీఎల్ క్రెడిట్ కార్డులు తిసుకున్నాడు. వాటిని యాక్టివేట్ చెస్తామని, మీ మొబైల్ కి వచ్చె ఓటీపీలు చెప్పాలంటూ సైబర్ నేరగాళ్లు నమ్మబలికారు. దీంతో తన సెల్‌కు వచ్చిన ఓటీపీలు చెప్పడంతో క్రెడిట్ కార్డు నుంచి 17వ తేదీ నుంచీ 20వ తేదీ వరకు రూ.1,85,000 సైబర్ నేరగాళ్ల తమ బ్యాంకు ఖాతాకు బదిలి చెసుకున్నారు. ఇదే తరహాలో మునెప్పనగర్‌లో మరో సంఘటన చోటు చేసుకుంది. ఉపాధ్యాయురాలు సుజనకూమారి సెల్‌కు వాట్సప్‌కు ఫైల్ మెసెజ్ రావడంతో ఓపెన్ చెయగా యాక్సెస్ అడగగా దాని క్లోజ్ చేసిన సైబర్ నేరగాళ్లు అప్పటికే ఆ మొబైల్‌ని హ్యాక్ చేసి తమ బ్యాంక్ అకౌంట్ నుంచి ఫ్లిప్‌కార్టు నుంచి రూ 58,800 కొనుగోలు చేశారు. బాధితులు పోలీసులకు వేర్వేరుగా ఫిర్యాదు చేశారు.

చంద్రబాబుతోనే రాష్ట్రం అభివృద్ధి

తుగ్గలి, మే 22: రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే.. టీడీపీ అధికారంలోకి వచ్చి చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని, అప్పుడే స్వర్ణాంధ్రప్రదేశ్ సాధ్యమవుతుందని టీడీపీ రాష్ట్ర నాయకులు తుగ్గలి నాగేంద్ర, బత్తిన వెంకట్రాముడు, తిమ్మయ్య చౌదరి, వెంకటస్వామి అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల 13న జరిగిన ఎన్నికల పోలింగ్‌లో మహిళలు, రైతులు, యువత టీడీపీ వైపే మొగ్గు చూపి సైకిల్ గుర్తుపై ఓటు వేశారని, ప్రజలు వైసీపీ రాక్షస పాలనకు అంతం పలికారని అన్నారు. వచ్చే నెల 4వ తేదీ ఎన్నికల ఫలితాల్లో టీడీపీ కూటమి అభ్యర్థులు ఘన విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు. టీడీపీ అధికారంలోకి రాగానే అన్ని కులాల కార్పొరేషన్లు ఏర్పాటు చేసి రుణాలు అందజేస్తామని పేర్కొన్నారు.

రైలు నుంచి దూకి వ్యక్తి ఆత్మహత్యాయత్నం

కోసిగి మే 22: మండల కేంద్రమైన కోసిగిలోని 9వ వార్డుకు చెందిన కమ్మరి నర్సన్న ఆచారి అనే వ్యక్తి వెళ్తున్న రైలు నుంచి దూకి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. వివరాల్లోకి వెళితే.. మంగళవారం మధ్యాహ్నం కుటుంబ సభ్యులతో గొడవపడి తాను ఆత్మహత్యకు చేసుకుంటున్నానని చెప్పి ఇంటి నుంచి వెళ్లిపోయిన నర్సన్న ఆచారి బుధవారం రాయచూరు నుంచి కోసిగి మీదుగా వెళ్తున్న ఎక్స్‌ప్రెస్ రైలులో రాయచూరులో రైలు ఎక్కి కోసిగి సమీపంలోకి రాగానే రన్నింగ్ మూడు మోరీల దగ్గర రైలు నుంచి దూకడంతో తీవ్ర గాయాలయ్యాయి. అక్కడే ఉన్న కొందరు రైతులు, యువకులు గమనించి నర్సన్నను ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా.. ప్రథమ చికిత్స అనంతరం పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం ఆదోనికి తరలించారు. నర్సన్న భార్యకు రెండు రోజుల క్రితమే గుండెకు ఆపరేషన్ జరిగిందని, కుటుంబంలో గొడవల కారణంగా నర్సన్న ఆచారి ఆత్మహత్యకు ప్రయత్నించి తీవ్ర గాయాలపాలయ్యాడని బంధువులు తెలిపారు.

చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి


వీరభద్రగౌడ్‌కు తిరుపతి ప్రసాదం అందిస్తున్న టీడీపీ నాయకుడు మహేష్

ఆలూరు, మే 22: చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని ఆలూరు టీడీపీ అభ్యర్థి వీరభద్ర గౌడ్ అన్నారు. బుధవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో ఆయన కార్యకర్తలతో మాట్లాడారు. ఈ సందర్భంగా టీడీపీ సీనియర్ నాయకులు మహేష్, తిరుమల తిరుపతి దేవస్థానం ప్రసాదాన్ని వీరభద్రగౌడ్‌కు అందించారు. తిరుమల వేంకటేశ్వర స్వామి ఆశీర్వాదంతో రాష్ట్రంలో టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి చంద్రబాబు సీఎం అవ్వడం ఖాయమన్నారు. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన హామీలన్నీ నెరవేరుస్తాడన్నారు. ఆలూరు ప్రాంతంలో సాగు, తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు పెండింగ్‌లో ఉన్న వేదవతి, నగరడోణ ప్రాజెక్టులు పూర్తి చేస్తామన్నారు. ఆలూరులో పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతకు ఉపాధి కల్పిస్తామన్నారు. సమావేశంలో మరకట్టు సర్పంచు ఎల్లప్ప, టీడీపీ నాయకులు ముద్దురంగయ్య, దేవేంద్ర, గూళ్యం రామంజి పాల్గొన్నారు.

ఉపాధి కూలీల ఆందోళన

- ఉపాధి హాజరులో అవకతవకలు
- ఫీల్డ్ అసిస్టెంట్ ఇంటిని ముట్టడించిన ఉపాధి కూలీలు


గజ్జెహళ్లిలో నిరసన వ్యక్తం చేస్తున్న ఉపాధి కూలీలు

హొళగుంద, మే 22: ఉపాధి పనులకు హాజరయ్యే కూలీల విషయంలో ఫీల్డ్ అసిస్టెంట్, మేటీ అవకతవకలకు పాల్పడుతున్నారని గజ్జహళ్లి గ్రామానికి చెందిన ఉపాధి కూలీలు ఆందోళన వ్యక్తం చేశారు. బుధవారం ఫీల్డ్ అసిస్టెంట్ రంజాని ఇంటిని 500 మంది ఉపాధి కూలీలు ముట్టడించి, ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరు రోజులకు పని చేస్తే, కేవలం మూడు రోజుల కూలి మాత్రమే పడుతుందని, అది కూడా తక్కువ మొత్తంలో రోజుకు రూ.250 చొప్పున బ్యాంకు ఖాతాకు జమ చేస్తున్నారని తెలిపారు. ఫీల్డ్ అసిస్టెంట్ చేయాల్సిన పనులను సైతం మేటి ద్వారా చేయించడం పై కూలీలు ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే ఉపాధి పనులకు రానివారికి సైతం రోజుకు రూ.300 చొప్పున కూలీ డబ్బు వేయడం పై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కష్టపడి పని చేస్తున్న తమకు న్యాయం జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సదరు ఫీల్డ్ అసిస్టెంట్, మేటిలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయంపై ఏపీవో భక్తవత్సలంను వివరణ కోరగా, ఫీల్డ్ అసిస్టెంట్, మేటిలపై పలు ఆరోపనలు వచ్చాయని, వాటిపై విచారణ చేస్తామని, ఉపాధి పనులకు వచ్చిన కూలీల హాజరు విషయంలో అవకతవకులకు పాల్పడినట్లు తెలిస్తే చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

ఫ్యాక్షన్ గ్రామాల్లో కార్డన్ సర్చ్ ఆపరేషన్


గ్రామాల్లోని ప్రజలకు అవగహన కల్పిస్తున్న పోలీసులు

గోనెగండ్ల, మే 22: ఓట్ల లెక్కింపు రోజు గ్రామాల్లో అల్లర్లు జరుగుతాయనే అనుమానం అందుకు అనుగుణంగా అధికార పార్టీ నాయకుల కదలికలు ఉండడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. బుధవారం మండల పరిధిలోని ఫ్యాక్షన్ గ్రామమైన కున్నూరులో కార్డన్ అండ్ సర్చ్ ఆపరేషన్, అనుమానిత ఇళ్లల్లో పోలీసులు సోదాలు చేశారు. గ్రామంలోని వీధుల్లో పర్యటించి గ్రామస్తులకు ఓట్లు కౌటింగ్ రోజు అల్లర్లు, పరస్పర దాడులకు పాల్పడకుండా అవగాహన కల్పించారు. ఓటింగ్ తరువాత జిల్లాలో కొన్ని ప్రాంతాల్లో గొడవలు, హత్యాయత్నాలు జరగడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. కౌంటింగ్ రోజు గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు గాను ముందస్తు గట్టి చర్యలు తీసుకుంటున్నట్లు గోనెగండ్ల సీఐ రామకృష్ణ తెలిపారు.

బాటిళ్లలో పెట్రోల్ నిషేధం: రాష్ట్రంలో కొన్ని చోట్ల పెట్రోల్ బాంబుల తయారుచేసి విధ్వంసానికి పాల్పడుతుండటంతో ఈసీ, ఉన్నత స్థాయి పోలీసు అధికారుల ఆదేశాల మేరకు మండలంలోని నాలుగు పెట్రోల్ బంకు యజమానులకు పోలీసులు నోటీసులు జారీ చేశారు. కాళీ బాటిళలో, క్యాన్లలో పెట్రోల్ పోయరాదని, కేవలం వాహనాలకు మాత్రమే పెట్రోల్ పోయాలని నోటీసులలో పేర్కొన్నారు. ఉల్లఘించి అమ్మకాలు జరిపితే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.